
సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
సోమవారం • 29 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 182 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/

(Dwaraka) Everyday NewsPapers App

సూర్యారాధన..



ఆర్కే బీచ్ వద్ద ఆదివారం ఉదయం ప్రభుత్వం నిర్వహించిన సూర్య నమస్కారం కార్యక్రమంలో వెయ్యి మంది విద్యార్థులతో, కలెక్టర్ ప్రవీణ్ కుమార్, అదనపు జేసీ, అధికారులు పాల్గొన్నారు.
- న్యూస్ లీడర్ / విశాఖపట్నం

గాజువాక ఎమ్మార్వో.. అవుట్





న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

అవినీతి అభియోగాలు ఎదుర్కొంటున్న గాజువాక తాహశీల్దార్ టి.వేణుగోపాల్ బదిలి అయ్యారు. ఏపీఐఐసీ కమీషనర్‌గా ఉండగా ఆయనకు గాజువాక తాహశీల్దార్‌గా అదనపు భాద్యతలు అప్పగించారు. ఈ మద్యకాలంలో ఏపీఐఐసీ భూములు అన్యాక్రాంతం కావడానికి ప్రధాన సూత్ర, పాత్ర దారిగా వేణుగోపాల్ ఉన్నారంటూ అవినీతి ఆరోపణలపై 'లీడర్'లో వచ్చిన వరుస కథనాలతో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆయన్ని హెచ్‌డీటీ ఇన్‌చార్జ్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గాజువాక తహశీల్దార్‌గా ఆరేళ్లగా జిల్లాలోనే తిష్టవేశాడు. రెండేళ్ల శిక్షణ కోసం ఛీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్(సిసిఎల్ఎ) నుంచి 2011లో ఇక్కడకు వచ్చిన ఆయన అప్పటి నుంచి కదలలేదు. అలాగే తహశీల్దార్ కార్యాలయాన్ని వదల లేదు. జిల్లాలో కీలకంగా ఉన్న విశాఖ అర్బన్, రూరల్ ఎమ్మార్వో పదవులను నిర్వహించిన ఆయన అనంతరం గాజువాక తహశీల్దార్‌గా 2014వ సంవత్సరం నవంబర్ నెల 12వ తేదీన చేరారు. నిజానికి అప్పటికే ఆయన తర్ఫీదు గడువు ముగిసింది. ఆ విషయాన్ని జిల్లా అధికారులు సిసిఎల్ఎకు తెలిపి జిల్లా నుంచి రిలీవ్ చేయాల్సి ఉంది. అయినా సరే అడ్డగోలుగా గాజువాక తహశీల్దార్‌గా ఆయనను నియమించారు. దీన్ని ఆసరాగా చేసుకొన్న వేణు గోపాల్ తనదైన శైలిలో రెచ్చిపోయి రాజకీయ నాయకులను

మిగతా 2లో ▶

ఐలా నుంచీ ఊస్టింగ్..

ఐలా కమిషనర్‌గా పదవి నుంచి కూడా టి.వేణుగోపాల్‌ను తప్పించడానికి ఫైలు సిద్ధమైంది. వేణుగోపాల్, అవినీతి, అక్రమాలపై 'లీడర్' వరుస కథనాలత ప్రచురించిన విషయం తెలిసిందే. దీంతో ఉన్నతాధికారులు వేణుగోపాల్‌పై చర్య తీసుకోవడానికి రంగం సిద్ధమైంది. దావోస్ వెళ్లి వచ్చిన పరిశ్రమలశాఖ మేనేజింగ్ డైరెక్టర్ దీనిపై సోమవారం ఉత్వర్వులు జారీ చేసే అవకాశం ఉంది.

నారీశక్తి జయహో: మోదీ



ఢిల్లీ: వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తూ తమకంటూ ప్రత్యేక స్థానాన్ని నెలకొల్పుతున్న మహిళలను ప్రధాని నరేంద్రమోదీ అభినందించారు. ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్‌లో ఆయన మాట్లాడుతూ నారీ శక్తి గొప్పతనాన్ని, పద్మ అవార్డు గ్రహీతలను ఆయన కొనియాడారు. 'నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ దూసుకెళ్తున్నారు. నాయకులుగా రాణిస్తున్నారు. నారీశక్తి గొప్పతనాన్ని చాటిచెబుతూ సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నారు. సుఖోయ్-30 యుద్ధ విమానాన్ని నడిపేందుకు ముగ్గురు మహిళలు భావనా కాంత్, మోహనా సింగ్, అవని చతుర్వేది శిక్షణ తీసుకుంటున్నారు' అని మోదీ తెలిపారు. కేవలం మహిళా సిబ్బందితో మతుంగా రైల్వే స్టేషన్ నడుస్తోంది. అక్కడ అంతా మహిళలే ఉంటారు. ఇది అభినందనీయం. మనదేశాన్ని పట్టి

మిగతా 2లో ▶

మా బాబే!


సెంటిమెంట్‌కు పట్టం

వినూత్నంగా అసంతృప్తులను ప్రసన్నం

సంక్షేమ పథకాలకు తీసిపోని ప్రచారం

శారీరక బాధలనూ వెల్లడిస్తున్న సీఎం

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెంటిమెంట్‌కు పట్టం కడుతున్నారు. తల్లికి వందనం, సూర్య నమస్కారం, ఆనంద ఆదివారం, గ్రామాలకు రండి.. వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ సెంటిమెంట్‌కు పెద్దపీట వేస్తున్నారు. ఆయా కార్యక్రమాలలో ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేస్తూ మరీ నిర్వహిస్తున్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ప్రచారం కల్పిస్తూ జరిపిస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలతో ఎటువంటి లబ్ధి పొందకపోయినా మానసికంగా అందరి మనసులు గెలుచుకునేవిగా ఈ కార్యక్రమాలు ఉన్నాయి. అయితే అవి ఎంత వరకు జనాలు ఆదరిస్తారనేది తెలియాలి. అంతేకాదు రాష్ట్రాభివృద్ధి కోసం తానెంతగా కష్టపడుతున్నానో కూడా చంద్రబాబు చెప్పకనే చెబుతున్నారు. ఆరోగ్యం సహకరించకపోయినా రాష్ట్రం కోసం కష్టంతోనే విదేశీ పర్యటన చేసివచ్చానని వెల్లడించారు. విరోచనాల వల్ల పెరుగున్నమే తింటూ దావోస్‌లో జరిగిన సమావేశాల్లో పాల్గొన్నానని చెప్పారు. ఎవరూ కాదన్నా, ఔనన్నా చంద్రబాబు కష్టపడుతూనే

మిగతా 2లో ▶

యోగా టీచర్ హత్య కేసులో కొత్త ట్విస్ట్

నిందితుడిపై దాడి • హత్యాయత్నామా? ఆత్మహత్య ప్రయత్నమా?



విశాఖ క్రైం, న్యూస్‌లీడర్: విశాఖలో సంచలనం సృష్టించిన యోగా టీచర్ పోలమరశెట్టి వెంకటరమణ హత్య కేసులో కొత్త ట్విస్ చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడైన జనగోల ఎడిటర్ కిలపర్తి వెంకటరమణపై ఆదివారం ఉదయం హత్యాయ్నతం జరిగింది. అయితే ఇది హత్యాయత్నమా? లేకా ఆత్మహత్యా యత్నమా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కేసు నుంచి తప్పిం చుకునే ప్రయత్నంగా నిందితుడు చాక చక్యంగా వ్యవహరిస్తున్నట్టు సమాచారం. బర్మా క్యాంప్ సమీపంలోని లాల్ బహుదూర్ గ్రౌండ్ దరి స్టీల్ సిటీ పబ్లిక్ స్కూల్ వేనుక ప్రాంతంలో ఈ రోజు ఉదయం కిలపర్తి వెంకటరమణపై దాడి కత్తులతో దాడి జరగడంతో తీవ్రంగా గాయపడినట్టు, ఈ ఘటనలో తీవ్రంగా

మిగతా 2లో ▶

మంత్రి పరిటాల సునీత ఇంటికి పవన్ కల్యాణ్..



అనంతపురం: జనసేన అధినేత పవన్ కల్యాణ్.. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీ తను ఆదివారం ఉదయం కలిశారు. చలోరే చలోరే చల్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం

మిగతా 2లో ▶

ఫైనల్లో సైనా ఓటమి



జకార్తా: ఇండోనేషియా ఓపెన్ ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ ఓటమి పాలైంది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో సైనా ప్రపంచ నంబర్‌వన్ తై జు యింగ్ చేతిలో 21-9, 21-13 తేడాతో ఓటమి పాలై టైటిల్‌ను చేజార్చుకుంది. తొలి గేమ్ నుంచి ఆధిక్యం ప్రదర్శించిన తై జు చివరి వరకూ అదే జోరును కొనసాగించింది. తై జు ఇండోనేషియా మాస్టర్స్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ టైటిల్‌ను గెలుచుకున్న తొలి చైనీస్ తైపే క్రీడాకారిణిగా తై జు నిలిచింది.

నా వ్యాఖ్యలు కాకతాళీయం

ఫిరాయింపుదారులకు మంత్రిపదవులు ఇప్పడం తప్పే

బీజేపీ శాసనసభా పక్షనేత విష్ణుకుమార్‌రాజు



విశాఖసిటీ, న్యూస్‌లీడర్: అమరావతి వైసీపీ కార్యాల యంలో ఈనెల 24తేదీన వైసీపీనేత, పిఏసీ చైర్మన్ బుగ్గన రాజేంద్రప్రసాద్ తో కలిసి మీడి యా సమావేశంలో తాను మాట్లాడిన మాటలు కేవలం కాకతాళీ యమని, ఆ వ్యాఖ్యలు ఇంత వివాదస్పదమ వుతాయను కోలేదని బీజేపీ శాసనసభా పక్షనేత ,ఉత్తరని యోజకవర్గం ఎంఎల్ఏ విష్ణుకుమార్‌రాజు తెలిపారు. ఆదివారం తనపార్టీ కార్యాలయంలో మీడియాసమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీ యాలకతీతంగా, పిఏసీ సభ్యుడిగా ఆ సందర్భంలో మాట్లాడానన్నారు. తాను మాట్లాడింది వైసీపీ కార్యాలయమనేది వాస్తవమేనన్నారు. సమీపంలో వున్న కార్యాలయంలో మీడియాతో మాట్లాడటంతో వివాదమయ్యిందన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడవద్దని సెక్యురిటీ చెప్పడంతో సమీపంతో వున్న వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడానన్నారు. తాను వైసీపీలో చేరడంలేదన్నారు. పార్టీ పిరాయించి వచ్చినవారికి మంత్రిపదవులు ఇవ్వడం తప్పేనని దాను అన్నమాటకి కట్టుబడి వున్నానన్నారు. అది తన వ్యక్తిగత అభిప్రాయమని,దీన్ని రాజకీయకోణంలో చూడాల్సిన అవసరంలేదన్నారు. సంకీర్ణధర్మాన్ని పాటిస్తామన్నారు. పొత్తులగురించి మాట్లాడే స్థాయి తనది కాదని ఆవిషయం అధిష్ఠానం చూసుకుంటుందన్నారు.

జగమేమాయ!



పరిహారాన్ని నొక్కేసి మేనేజ్ చేయడం ఎలాగో కనీసం మీరు వెళ్లిపోతున్నడైనా చెప్పండి సార్..!

గంటా మార్కు రాజకీయంతో పార్టీ కుదేలు

విజయనగరం జిల్లాలో మారుతున్న రాజకీయ పరిణామాలు

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ రాజకీయాలు గాడి తప్పుతున్నాయా? తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక సామాజిక వర్గం నాయకులు వైకాపా ముఖ్యనేతలతో చెలిమి చేస్తున్నారా? తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు వేరు కుంపటి రాజేస్తున్నారా...? జిల్లాలో ఇటీవల కాలంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే ఔననే సమాధానం వస్తుంది. నిన్నమొన్నటి వరకు విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట. తెలుగుదేశం పార్టీలో నెంబర్ 2గా చలామణి అవుతూ ఉత్తరాంధ్ర రాజకీయాలకు దిక్సూచిగా మారిన కేంద్రమంత్రి పి.అశోక్‌గజపతిరాజు రాజకీయప్రాభవం క్రమంగా మసకబారుతోంది.

'గంటా'పథం.. తెలుగుదేశం పార్టీ అంటే అశోక్‌గజపతిరాజే. అందుకనే ఆ పార్టీ కార్యాలయం కూడా అశోక్ బంగ్లానే. జిల్లాలో పార్టీ పరంగా జరిగే ఏ కార్యక్రమమైనా అశోక్ కనుసన్నల్లోనే జరిగేది. అశోక్ అంగీకారం లేకుండా పార్టీ పరంగా ఏ మార్పు గానీ, చేర్పు గానీ జరిగేది కాదు. అశోక్ బంగ్లాలోనే తెలుగుదేశం పార్టీ విధివిదానాల రూపకల్పన, పార్టీపదవుల పంపకం సాగేది. అటువంటిది ఇటీవల కాలంలో పరిస్థితి మారింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా పక్క జిల్లాకు చెందిన గంటా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి కుడి ఎడమైంది. ఇది రాజకీయం కాబట్టి కుడిఎడమైందని సర్దుకుపోవటానికి లేదు. అప్పుడప్పుడే గంటా జిల్లాకు వచ్చినప్పటికీ 24గంటలూ జిల్లా రాజకీయాలపై సదరు ఇన్‌ఛార్జి మంత్రి మూడో కన్ను వేసినట్లు ఇక్కడ పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. జిల్లాలోని గజపతినగరం, విజయనగరం ఎమ్మెల్యేలు కె.ఎ.నాయుడు, మీసాల గీత నేరుగా గంటాతోనే రాజకీయసంబంధాలను కొనసాగిస్తున్నారనేది బహిరంగ రహస్యం. జిల్లాలో ఏమి జరిగినప్పటికీ ఆ సమాచారం సెకన్లలో గంటాకు చేరిపోతోంది. పార్టీ పరమైన అంశాలు కూడా గంటా దృష్టికి వెళుతున్నాయి. ఈ విషయాలని సాక్షాత్తు అశోక్ బంగ్లా కోటరీ సభ్యులే కోడై కూస్తున్నారు. దీనికి తోడు ఎస్‌కోట ఎమ్మెల్యే



మిగతా 2లో ▶



సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | సోమవారం 29-1-2018

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3
CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
9735 1/9-6/3

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
9997 6/1 - 11/2

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155
11313 23/1-24/2



ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో (P/F Time) పనిచేయుటకు M/F
టెలీకాలర్స్, మార్కెటింగ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్
కావలెను. జీతం 10 వేలు నుండి
8142485443, 8919992357
11307 21/1-5/2

WANTED
Required any CDC & STCW to go on Ship Rig and platform
Qua : 10th, ITI, Diploma & Cook
Pujari Bhavan, Panjab Hotel Jn., VSp.
0891-2731089
94409 39760
11036 25/1-1/2

కావలెను
A.C బార్ & రెస్టారెంట్ లో పనిచేయుటకు వెయిటర్స్ కావలెను.
జీతం : 10,000/- +మధ్యాహ్న భోజనం.
ఫిషింగ్ హార్బర్ వద్ద, వైజాగ్
89197 97117
11308 22/1-29/1

రిసెప్షనిస్ట్ (M) కావలెను
శ్యామ్ డార్మెటరీ
2వ అంతస్తు, టైటాన్ షోరూం బిల్డింగ్ ద్వారకానగర్, వైజాగ్.
92466 15866
11315 24/1-31/1

PLOTS FOR SALE
అద్భుతమైన ఆఫర్, నెలవారి వాయిదా పద్ధతిలో కొత్తవలస దగ్గర ప్లాట్స్. నెలకి 5000/- ఆనందపురం దగ్గర వుడా ప్లాట్లు NH-5 కి 1/2 కి.మీ దగ్గరలో
85018 51255
77949 39340
11316 24/1-31/1

PLOT FOR SALE
పైడి భీమవరం దగ్గర హైవే ఫేసింగ్ అప్రూవ్డ్ లేఅవుట్ 25 ఎకరాల వెంచర్‌లో గేటెడ్ కమ్యూనిటీ గజం రూ.3900/- డైరెక్ట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మబడును.
83328 23999
11181 12/1-16/2



11165 3/1-8/2

కావలెను
Bajaj Electricals Service Centre లో పనిచేయుటకు మిక్సీలు, ఫ్యాన్లు, ఎయిర్‌కూలర్స్ రిపేర్ చేయగల ఫీల్డ్ టెక్నిషియన్స్ కావలెను.
జీతం : 6000/- నుండి 10,000/-
95331 12265
85002 63672
9584 26/1-2/2

కావలెను
MVP ఆఫీస్‌లో పనిచేయుటకు ఆఫీస్ బోయ్స్ కావలెను.
95503 60835
11318 27/1-3/2

కావలెను
డైలీ శాలరీ 200/- నుంచి 400/-
ఈ క్రింది స్టాఫ్ కావలెను
- శారీఫాల్స్, బ్లౌజులు కుట్టుటకు స్త్రీ - 1
- స్నాక్స్ : బజ్జిలు, బొబ్బట్లు తయారు చేయుడానికి -1
- ఐస్ క్రీమ్, మిల్క్‌షేక్ అమ్ముడానికి -1
70757 11105
11037 27/1-3/2

వెంటనే కావలెను
సిటీ లిమిట్స్‌లో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్, హెల్పర్స్ కావలెను.
79895 94848
11310 23/1-30/1

కావలెను
శ్వేతా ప్లాస్టిక్ షాపులో పనిచేయుటకు (స్త్రీలు) హెల్పర్స్ మరియు (స్త్రీలు) టైలర్స్ కావలెను.
జీతం : 5500/- నుండి 6000/-వరకు.
93931 08015
9581 22/1-29/1

PLOTS FOR SALE
90 Sq.Yards. Rs.5,40,000/- at Padmanabham Mandalam, Vizag.
No Other Charges.
100% Bank Loan Facility
Cont : SUNIL
91004 71622
11314 23/1-30/1

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
9998 8/1 - 11/2

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ హోమియో చికిత్స కొరకై సంప్రదించండి.
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి


కావలెను
ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ (పార్ట్ / ఫుల్ టైం)కావలెను
వెయిటర్స్ (M/F)
స్టాల్‌బాయ్స్
క్యాషియర్స్
మాస్టర్స్
హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆర్‌టిసి కాంప్లెక్స్ జంక్షన్, వైజాగ్
99491 76199
99499 96867
11312 23/1-30/1

కావలెను
కార్పొరేట్ సూపర్ మార్కెట్ నందు పనిచేయుటకు 10 పాస్ / ఫెయిల్
సేల్స్ గర్ల్స్
జీతం : 6000/- + ఇన్‌సెంటివ్స్
డెలివరీ బాయ్స్
కావలెను. జీతం 6000 + పెట్రోలు + ఇన్‌సెంటివ్స్ 2 వీలర్ ఉన్న వారికి ప్రాధాన్యత
81848 36800
98484 58155
9583 25/1-1/2

DTP ఆపరేటర్ కావలెను
తెలుగు, ఇంగ్లీషులలో టైపింగ్ అనుభవం కలిగి Net, Photoshop నందు పరిజ్ఞానం గల DTP ఆపరేటర్ కావలెను
విశాఖ వాసులకు ప్రాధాన్యత
బాలాజీనగర్, సిరిపురం, వైజాగ్-03.
90320 33967
90633 68823
11035 23/1-30/1

కావలెను
ఎ.సి డార్మిటరీ లో పనిచేయుటకు మేనేజర్స్ కావలెను.
వయస్సు 45సం॥పైబడినవారు.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత.
98494 59904
94907 90356
9582 23/1-30/1

కావలెను
కేటరింగ్ కొరకు వంట మాస్టర్ & అసిస్టెంట్ వంట మాస్టర్ కావలెను. డాబాగార్డెన్స్, వైజాగ్.
Cont : VENKAT
90302 82815
11190 23/1-30/1



DISTANCE / REGULAR
10th, Inter, BA, B.com, B.Sc డిగ్రీలకు మరియు DMLT B.Sc (MLT) కోర్సులకు ప్రాక్టికల్స్ మరియు వైవా చెప్పబడును.
73960 95586
85199 18925
11317 25/1-1/2

లీడర్
చదవండి ! చదివించండి!!

మా బాబే!

(మొదటి పేజీ తరువాయి)

ఉంటారని అందరూ విశ్వసిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా సీఎంగా ఉన్నప్పుడు కూడా ఇదే విధంగా చొరవ చూపిన సంగతి తెలిసిందే. అయితే అప్పటి పాలనకు భిన్నంగా ఈసారి వినూత్న కార్యక్రమాలతో చంద్రబాబు ముందుకు వస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ఉన్న లోటుపాట్లను కప్పిపుచ్చేందుకు ఇటువంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ సెంటిమెంట్‌తో ప్రజలను మంచి చేసుకునేందుకు బాబు యత్నిస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. డ్వాక్రా రుణాలు, రైతు రుణాల హామీ పూర్తిస్థాయిలో నెరవేరకపోవడంతో అటు రైతుల్లోనూ, ఇటు మహిళల్లోనూ వెల్లుబీకిన వ్యతిరేకతను చల్లబరిచేందుకు వినూత్న కార్యక్రమాలంటూ విపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి. నిరుద్యోగ భృతి టీడీపీ ఎన్నికల హామీ ప్రతిపక్షానికి దొరికిన బ్రహ్మాస్త్రం వంటిది. బాబు వస్తే జాబు తన కొడుకుకు మాత్రమే వచ్చిందని వైసీపీ ఎమ్మెల్యే రోజాలాంటి వారు అవకాశం దొరికినప్పడల్లా విమర్శలు చేస్తూనే ఉన్నాయి. అయితే త్వరలోనే నిరుద్యోగ భృతి ప్రారంభిస్తామని ఇటీవల సీఎం చంద్రబాబు ప్రకటించారు. అధికారం వచ్చి మూడేళ్లు గడిచిపోయే వరకు కూడా పథకాలు అమలుచేయకపోవడం పట్ల నిరుద్యోగులు అసంతృప్తిగా ఉన్నారని పలువురు నేతలు మండిపడుతున్నారు. తమిళనాడులో విశేష ప్రజాదరణ పొందిన అమ్మక్యాంటిన్‌లు ఏపీలో అన్న క్యాంటిన్‌లుగా ప్రారంభించారు. కాకపోతే అవి వేళ్లపైన లెక్కపెట్టుకునే విధంగానే ఉన్నాయి. వాటిని కూడా విస్తరిస్తామని సీఎం తాజాగా వెల్లడించారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలు మొక్కుబడిగానే మొదలపెడుతున్నారనే విమర్శలకు బలం లేకపోలేదు. తక్కువ ఖర్చుకే నెట్, టీవీ, టెలిఫోన్ అంటూ ఫైబర్‌గ్రిడ్ పథకం కూడా మాటలకే పరిమితమయింది. ఈ విధంగా పథకాలు పేరుకు మాత్రమే పరిమితమవుతున్న తరుణంలో సెంటిమెంట్ కార్యక్రమాలతో ప్రజలను బాబు ప్రసన్నం చేసుకుంటున్నారనే పెదవివిరుపులు కనిపిస్తున్నాయి.

యోగా టీచర్ హత్య కేసులో కొత్త ట్విస్ట్



(మొదటి పేజీ తరువాయి)

గాయపడి ప్రస్తుతం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. నగరంలోని మద్రిపాలెం రైతుబజార్ సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకున్న యోగా టీచర్ పొలమరశెట్టి వెంకట రమణ హత్య కేసు పెనుదుమారం రేపిన విషయం తెలిసిందే. ఇంట్లో నుంచి బయటకు పిలిచి నలుగురు దుండగులు రాడ్లతో కొట్టి అతిక్రూరంగా హతమార్చిన విషయం విదితమే. అయితే, యోగా టీచర్ వెంకటరమణ హత్యకు సంబంధించి కిలపర్తి వెంకటరమణ డీల్ డబ్బులు ఇవ్వకపోవడంతో ఆయనపై సుఫారీ గ్యాంగ్ దాడి చేసినట్టు తెలిసింది. మరో విషయం ఏమిటంటే నిందితుడు కిలపర్తి వెంకటరమణ తప్పించుకునే ప్రయత్నంలో ఈ దాడి తన ద్వారా జరిగినట్టు సమాచారం. ఈ కేసులో పోలీసులు వైఫల్యంగా తెలుస్తోంది. హత్య జరిగిన వెంటనే నిందితుడిని అదుపులో తీసుకోలేకపోయారు. మరుసటి రోజు హత్యయత్నం జరగడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యోగా టీచర్ హత్యకు కారకుడైన కిలపర్తి వెంకటరమణ నగరంలో ఉండడం, ఆయనపై దాడి జరగడం, సీసీ ఫుటేజ్ ఆధారంగా వున్న నలుగురు వ్యక్తులు ఇంకా పరారీలో ఉండడం కేసుపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం పోలీసులు నిందితుడిగా అనుమానిస్తున్న జనగోల ఎడిటర్ కిలపర్తి వెంకట రమణపై గోపాలపట్నం, ఫోర్త్ టౌన్, పెందుర్తి పోలీసుస్టేషన్లలో ఆయనపై కేసులు ఉండడం, స్వతహాగానే నేరప్రవృత్తిని కలిగి ఉండడం. సమాజంలో పాత్రికేయులుగా చెలామణి కావడం, ఆయనపై దాడి జరిగిన ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై డీసీపీ టి.రవికుమార్‌మూర్తి, వెస్ట్ ఏసీపీ లంకా అర్జున్ ఆరా తీస్తున్నారు. ఎయిర్పోర్ట్ జోన్ సీఐ మళ్ల శేషు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల సంచలనం రేపిన రౌడీ షీటర్ గేదెల రాజు హత్య కేసులో క్షత్రియభేరి పత్రిక ఎడిటర్ భూపతిరాజు శ్రీనివాసరాజు పాత్ర అందరికీ తెలిసిందే. ఏకంగా పత్రికా కార్యాలయంలోనే గేదెల రాజును హత్య చేయించి సంచలనం సృష్టించాడు. ఇప్పుడు తాజాగా పాత్రికేయ వృత్తిలో ఉన్న వెంకట రమణ ఇంకో హత్యకు తెగబడడం, ఆయనపై దాడి జరగడం సంచలనం రేకెత్తిస్తోంది.

మంత్రి పరిటాల సునీత ఇంటికి పవన్ కల్యాణ్..

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో పర్యటిస్తున్న పవన్ ..శనివారం రైతుల, వ్యవసాయ, ఇతర రంగాల నిపు ణులతో సమావేశమ య్యారు. ప్రధానంగా జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ప్రజాప్రతినిధులను కలసి వివరిస్తానని చెప్పారు. ఈ మేరకు ఇవాళ పవన్ కల్యాణ్ అనంతపురంలోని మంత్రి సునీత ఇంటికి వెళ్లారు. అక్కడ మంత్రితో పాటు సాగునీటి రంగ నిపుణులతో కలసి హంద్రీనీవా ప్రాజక్టు పై చర్చించారు. హంద్రీనీవా వలన కలిగే ఉపయోగాలు.. ఎప్పటిలోగా పూర్తవుతుందనే విషయాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సునీతకు జిల్లా రైతు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని ప్రజా ప్రతినిధుల ద ృష్టికి తీసుకెళ్తున్నానని చెప్పారు. తాను కూడా రాయలసీమ పరిస్థితులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తున్నట్లు వివరించారు. రాయలసీమకు హైకోర్టుతో పాటు ఇతర అంశాలపై త్వరలో ప్రధానమంత్రిని కలసి వివరించనున్నట్లు చెప్పారు.

పరిటాల కుటుంబాన్ని కలవడం ఇదే మొదటిసారి

తాను పరిటాల కుటుంబాన్ని కలవడం ఇదే తొలిసారని పవన్ స్పష్టం చేశారు. పరిటాల కుటుంబం, తనకు మధ్య గతంలో ఏదో జరిగిందని వస్తున్న వార్తలపై మీడియా అడిగిన ప్రశ్నకు పవన్ నవ్వుతూ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రితో గంటపాటు చర్చించిన పవన్.. తేనీరు తాగి తిరిగి వెళ్లిపోయారు.

పెద్దగొట్టిపాడులో దళితులపై దాడిచేసిన వారిని శిక్షించాలి



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: పెదగొట్టిపాడు దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలని భారత నాస్తిక సమాజం నాయకులు డిమాండ్ చేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి ఆదివారం నిరసన చేపట్టారు. ఈ మేరకు వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ తక్షణమే ఈ వ్యవహారంపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, ఎస్సీ, ఎస్టీ చట్టం పరిధిలో కేసులు పెట్టి నేరస్థులను శిక్షించాలన్నారు. సాంఘీక బహిష్కరణ ఎత్తివేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి నక్కా ఆనందబాబు, కారెం శివాజీ తదితర బాధ్యత గల నాయకులు ఆ ప్రాంతాన్ని సందర్శించాలన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నిరసనలో ప్రజా సంఘాల నాయకులు రాంప్రభు, పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు పివి. రమణ, ఆచార్య మంజులత, తదితరులు పాల్గొన్నారు.

పెదజాలారిపేటలో హత్య

అన్నను చంపిన తమ్ముడు కుటుంబ కలహాలే కారణం

విశాఖక్రైం, న్యూస్‌లీడర్: తోడబుట్టిన తమ్ముడే సొంత అన్నను చంపిన వైనం స్థానికంగా కలకలంరేపింది. వివరాల్లోకి వెళితే ఎంవీపీజోన్ పోలీస్ పరిధిలో గల పెదజాలారిపేటలో ఆదివారం ఉదయం మద్దు జగదీష్(40)ను తన తమ్ముడు స్వామి కత్తితో పొడిచి దారుణంగా చంపేసాడు. కుటుంబ కలహాలే హత్యకు కారణమని స్థానికులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి వున్నారు. సముద్రంలో చేపల వేటకు వెళ్ళి కుటుంబాన్ని పోషిస్తున్న వ్యక్తి చనిపోవడంతో కుటుంబం దిక్కులేనిదైంది. ఎంవీపీ పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11192 27/1 -11/2

ఏపీకి అంబాసిండర్ సూర్యుడు

సీఎం నారా చంద్రబాబు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి అంబాసిండర్ సూర్యుడు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో సూర్యారాధన కార్యక్రమం జరిగింది. సీఎం మాట్లాడుతూ సూర్యారాధన ప్రజా హిత వేడుక అని, అన్ని మతాల్లోనూ సూర్యుడికి ప్రాధాన్యం ఉందన్నారు.

గ్రామాలు వచ్చి చూడండి.. రూపురేఖలు మారిపోతున్నాయి...!

ఏపీలో పెట్టుబడులకు అనువైన పరిస్థితులు ఉన్నాయి

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్లుగా ఎన్ఆర్‌లు మారాలి

ఎన్ఆర్ఐలతో మంత్రి నారా లోకేష్

ప్రత్యేకప్రతినిధి

కేవలం మూడున్నర ఏళ్లలోనే ఎన్నో సమస్యలు అధిగమించి అభివృద్ధి సాధించామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటనలో డాలస్ చేరుకున్న లోకేష్‌కు ఎన్ఆర్ఐలు ఘన స్వాగతం పలికారు. డాలస్ నుంచి మంత్రి ఒడిస్సా వెళ్లి ఎన్ఆర్ఐలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి మంత్రి నారా లోకేష్ వివరించారు. గ్రామాల అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నామని, సిసి రోడ్లు,ఎల్ఈడి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, అంగన్వాడీ కేంద్రాలు, పంచాయతీ భవనాలు లాంటి మౌలిక వసతులతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయన్నారు.

పారిశ్రామిక అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు,పాలసీలతో పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. కియా, అపోలో టైర్స్, ఇసుజూ లాంటి కంపెనీలు వచ్చాయన్నారు. ఐటి రంగం కూడా భాగా అభివృద్ధి చెందుతుందని, హెచ్ సిఎల్,జోహో, కాన్స్యూయెంట్, ఏఎన్ఎస్ఆర్ లాంటి పెద్ద కంపెనీలు వచ్చాయన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ కోసం ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఫాక్స్ కాన్, కార్బన్, సెల్ కాన్, డిక్సన్ ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని ఇంకా మరిన్ని



పెద్ద కంపెనీలు త్వరలోనే రాబోతున్నాయని లోకేష్ వెల్లడించారు. ఎన్ఆర్ ఐలు అంతా ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపుని చ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ఇక్కడ ప్రచారం చెయ్యాలని చెప్పారు. అనంతరం అమెరికాలో మంత్రి నారా లోకేష్ ఇన్వెస్ట్మెంట్ రోడ్ షోలో పాల్గొన్నారు. లోకేష్ అమెరికా పర్యటన 9 రోజుల పాటు కొనసాగనుంది. పలువురు పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల అధిపతులతో మంత్రి నారా లోకేష్ భేటీ అవుతారు.లాస్ యాంజిల్స్, సాన్ ఫ్రాన్సిస్కో, సియాటిల్, అట్లాంటా, న్యూయార్క్, బోస్టన్ రాష్ట్రాల్లో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తారు.

గాజువాక ఎమ్మార్వో అవుట్

(మొదటి పేజీ తరువాయి)

మచ్చికచేసుకొని రెవెన్యూ లొసుగులను బహిర్గతం చేశారు. ప్రభుత్వ, ఎపిఐఐసి భూములపైనే వ్యవహారం నడిపారు. గాజువాక మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను జిరాయితీ భూములుగా మార్చివేస్తూ నిషేధిత ఆస్తుల జాబితాను ఇష్టారాజ్యంగా ట్యాంపర్ చేశారు. గాజువాక తాహశీల్దార్‌గా అదనపు బాధ్యతలు తీసుకున్న వేణుగోపాల్ ప్రజల్లో అసంతృప్తి, ప్రభుత్వ భూములకు సంబంధించిన రికార్డులు మాయం కావడంతో పలువురు సిట్ అధికారులకు ఆయనపై ఫిర్యాదులు అందించినా జిల్లా అధికారులు వేణుగోపాల్‌పై చర్యలు తీసుకోని కారణంగా ఈ మధ్య కాలంలో వస్తున్న అభియోగాల నేపథ్యంలో ఆయన బదిలీ కాబడ్డారు.

నారీశక్తి జయహో: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పీడిస్తున్న దురాచారాలైన బాల్యవివాహాలు, వరకట్నాన్ని వ్యతిరేకించే ప్రయత్నం జరగడం చాలా మంచి విషయం. బిహార్ ప్రజలు 13వేల కిలో మీటర్ల పొడవైన మానవహారంగా ఏర్పడి ఈ దురాచారాలను వ్యతిరేకించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో మహిళలు ఎంతో ధైర్యంగా ఈ-రిక్షాలను నడుపుతుండటం అభినందనీయం. అక్కడి పరిస్థితులను ఇది మారుస్తుంది. పద్మశ్రీ అవార్డు గ్రహీత అరవింద్ గుప్తా.. వ్యర్థాలను ఉపయోగించి చిన్నారుల కోసం ఆట వస్తువులు, బొమ్మలు తయారు చేస్తున్నారు. సమాజంలో మార్పులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్న ఆయనను మేము పద్మశ్రీతో గౌరవించాం. కేరళకు చెందిన లక్ష్మీ కుట్టి. ఆమె ఇప్పటికీ చిన్న గుడిసెలోనే నివసిస్తున్నారు. అడవిలో దొరికే మూలికలతో దాదాపు 500 రకాల మందులను తయారు చేసింది.

గంటా మార్కు రాజకీయంతో పార్టీ కుదేలు

(మొదటి పేజీ తరువాయి)

కోళ్ల లలితకుమారి సౌతం ఇటీవల కాలంలో గంటాతో రాజకీయ అనుబంధం పెంచుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకు వేపాడ రాజకీయాలు ఆమెకు బాగా కలిసివచ్చాయి. జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి జెడ్పీటీసీగా ప్రాతినిధ్యం వహిస్తున్న వేపాడ మండలంలో నెలకొన్న పరిస్థితులే ఇందుకు నిదర్శనం. వేపాడ మండలంలో గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల అమలు అంతంతమాత్రమే. ఈ పనులను ప్రతిపాదించి ఆమోదించడానికి ఇన్‌ఛార్జి మంత్రి అంగీకారం ఉండాలి. సరిగ్గా ఇదే అంశం ఆ మండలం నియోజకవర్గమైన ఎస్‌కోటకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి రాజకీయంగా బాగా కలిసివచ్చింది. ఇదే అవకాశంగా కోళ్ల బహిరంగంగానే గంటా'పథం'లోకి వెళ్లినట్లు అయింది. అందుకే జిల్లాలో ఒక విచిత్రమైన రాజకీయపరిస్థితిని జెడ్పీ ఛైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ఉపాధిహామీపథకం జెడ్పీ ఛైర్‌పర్సన్ పర్యవేక్షణలో అమలుకావాలి. కానీ పనులు అంగీకారం మాత్రం ఇన్‌ఛార్జి మంత్రికి అప్పగించారు. దీంతో తన సొంత మండలంలో కూడా జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉపాధిహామీ పనులకు హామీ ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది.

అంతకంతకు దూరం

అందరూ అనుకుంటున్నట్లే కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజుకు ఈ తరహా రాజకీయాలు ఒంటపట్టవు. ఆయన ముందునుంచి తనదైన బాణిలో ముందుకు అడుగువేసేవారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు దగ్గర ఆయనకు ఒక ప్రత్యేకస్థానం ఉంది. అందుకనే ఆయన ఏనాడూ కూడా, ఏ రకంగానూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ ప్రస్తుతం గంట మార్పు రాజకీయంతో అశోక్ కోటకు బీటలు పడుతున్నాయి. ప్రస్తుతం పార్టీలోనే ఒక సామాజిక వర్గం గంటాకు దగ్గర అవుతోంది. ఈ పరిస్థితులను ఆకళింపు చేసుకునే స్థితిలో అశోక్‌బంగ్లాలేదు. ఎందుకంటే కేంద్రమంత్రి కావడంతో అశోక్ పూర్తిస్థాయిలో జిల్లా రాజకీయాలపై దృష్టిసారించలేకపోతున్నారు. మరో మంత్రి సుజయకృష్ణ రంగారావు పార్టీపరంగా ఉన్నా లేనట్లే. ఆయన కూడా అశోక్ ప్రాపకంపైనే ఆధారపడివున్నారు. ఆయన పనితీరు అంతంత మాత్రమే. జిల్లాకు వచ్చామా, పర్యటించామా, వెళ్లామా అన్న తీరులోనే సుజయకృష్ణ పనితీరు ఉంటుంది.

ఈ నేపథ్యంలో పార్టీకి చెందిన మరో సామాజిక వర్గం మొన్నటి వరకు కాంగ్రెస్‌లో ఒక వెలుగువెలిగి, నిన్న వైకాపాలో చేరి ఉనికి కోసం ఉవ్విళ్లూరుతున్న ఓ ముఖ్యనేతకు దగ్గర అవుతున్నారు. గంటా హవాను ఎదుర్కోవాలంటే అశోక్‌బంగ్లా రాజకీయం సరిపోదని వీరు అభిప్రాయపడుతున్నారు. ఈ కారణంగానే సదరు ముఖ్యనేతకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పార్టీ గుట్టు ఇప్పుతున్నట్లు సమాచారం. మొత్తం మీద జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలకు కేంద్రబిందువైన అశోక్‌కోటలో గంటా పాగా వేసినట్లేనని ఘంటాపథంగా ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులే చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీలో ఏయే మార్పులు చోటుచేసుకుంటాయన్నది వేచిచూడాల్సిందే.

విశాఖ రెంటల్ ఏజన్సీ
ఇల్లు అద్దెకు కావాలన్నా/ ఇవ్వాలన్నా
రెసిడెన్షియల్, ఆఫీసు, షాపులు, బ్యాచిలర్స్, గొడౌన్స్, గెస్ట్‌హౌస్, షోరూమ్స్ అద్దెకొరకు మరియు ప్రోపర్టీ అమ్మాలన్నా/కొనాలన్నా సంప్ర॥
9030208392, 8008335248
11319 28/1-4/2

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547
11038 28/1-4/2

కావలెను
కూర్మన పాలెం, ఎం.వి.పి పోర్ట్, పెదగంట్యాడ, గాజువాక ఏరియాలలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను.
8 గంటల డ్యూటి,
మరియు లేడి సెక్యూరిటి కావలెను.
9030208392, 8008335248
9585 28/1-4/2

భూమి పాసు పుస్తకం పోయింది
అనకాపల్లి మండలం కొండుపాలెం గ్రామానికి చెందిన అగ్రపు రామకృష్ణ సన్ ఆఫ్ లేటు రాములుకు చెందిన పట్టాదారు పాసు పుస్తకం పోయింది. ఖాతా నంబరు 276 పాసు పుస్తకం నంబరు 208266 గల పుస్తకం కొండుపాలెం గ్రామం నుంచి అనకాపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వస్తుండగా మార్గమధ్యలో పోయింది.
దొరికిన వారు సెల్ నంబరు : 70939 32507కు సంప్రదించవలెను.
11193 1day

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11039 28/1-4/2

(Dwaraka) Everyday NewsPapers App

రైల్వేజోన్ ప్రకటించాలి

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ప్రకటించాలని కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి ఆంధ్రా పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. బడ్జెట్ సమావేశాల్లో ఈ సారైన ఇచ్చిన వాగ్దానం అమలు చేసే విధంగా రైల్వేజోన్ ప్రకటించాలని జేఏసీ చైర్మన్ జేటీ రామారావు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ రైల్వే కార్మిక నాయకులు కె. రామ చంద్రమూర్తి, బొబ్బాది అప్పారావు, మళ్ళ కోటేశ్వరరావు, శ్రీనువాస్, బి. నీలకంఠం, రాజు, ప్రసాద్, నరసింహమూర్తి పాల్గొన్నారు.

చుక్కల మందుకు చక్కని స్పందన


చినవాల్తేర్ వద్ద....


ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద...


ప్రకృతి చికిత్సాలయంలో ....


స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో


గాజువాకలో....




41,42వ వార్డులలో

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం విశాఖలో వాడవాడలా వైద్య సిబ్బంది నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనే కాకుండా బస్‌స్టాప్‌లు, ప్రధాన కూడళ్ళ వద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాచినవాల్తేర్ ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన చుక్కల మందు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ, జేసీ సృజన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు

ప్రకృతి చికిత్సాలయంలో ....

పల్స్‌పోలియో దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రకృతి చికిత్సాలయంలో శ్రీగాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పోలియో చుక్కల కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత దేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చేందుకు అందరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.లక్ష్మి, జాతీయ అవార్డు గ్రహీత ఆర్.రవికుమార్, ఎస్.మహేష్, సత్యశ్రీనివాస్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో

పోలియో రహిత సమాజంగా దేశాన్ని తీర్చిదిద్దాలని ఏస్ టీచ్ అస్పత్రి అధినేత డాక్టర్ జహీర్ అహ్మద్ అన్నారు. ఆదివారం స్థానిక వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అవరణలో చేపట్టిన పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొన్న అయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, చింతపల్లి పోతరాజు, డీఎస్.అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.


కంచరపాలెంలో


కేఆర్ఎం కాలనీలో

కంచరపాలెంలో ..

ఆచార్య కూటికుప్పల సూర్యారావు ఆధ్వర్యంలో పోలియో చుక్కలు పిల్లలకు వేశారు .ఈ సందర్భంగా డాక్టర్ సూర్యారావు మాట్లాడుతూ ప్రతి ఏటా పోలియో కార్యక్రమం అస్పత్రి వర్గాలు ముందుగా ప్రచారం చేయడంతో పెద్ద సంఖ్యలో చిన్నారులు తమ తల్లి తండ్రులతో తరలి వచ్చారన్నారు .నిజానికి పోలియో చుక్కలు వేయడంపై కొందరు తల్లుల్లో అపోహలు ఉన్నాయని దీని పై ప్రజలు అవగాహన కల్పించడం అవసరమని పేర్కొన్నారు. జ్వరం, జలుబు ఉన్న సమయంలో కూడా పోలియో చుక్కలు వేయించ వచ్చు నని తెలిపారు .దీనిపై నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పించిన ఆరోగ్య భారత్ సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన తల్లులకు పిల్లలకు సౌకర్యార్థమే మినరల్ వాటర్స్ బిస్కెట్లు పంపిణీ చేశారు.

42వ వార్డులో

స్థానిక జీవియంసి 42 మర్రిపాలెం వుడా లే అవుట్ లో టీడీపీ నగర కార్య దర్శి మండలపు వాసు దేవరావు చౌదరి పిల్లలకు పోలియో చుక్కలు . వేశారు .ముఖ్యంగా 5సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు తప్పనిసరిగా పోలి యో చుక్కలు వేయాలని సందర్భంగా తెలిపారు

41వ వార్డులో

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ స్థానిక జీవీఎంసీ 41వ వార్డులో టీడీపీ నాయకులు కుట్టా (కార్తీక్) పలు ప్రాంతాల్లో పోలియో చుక్కలు ఆదివారం వేశారు .ముఖ్యంగా తమ్మడ పాలెం , శ్యామసుందర్ నగర్ ,మున్సిపల్ స్కూల్ ప్రాంతాలలో పోలియో చుక్కలు వేశారు .

గాజువాకలో

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం గాజువాకలో వాడవాలా వైద్య సిబ్బంది నిర్వహించారు. ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లోనే కాకుండా బస్‌స్టాప్‌లు, ప్రధాన కూడళ్ళ వద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. జీవియంసి 68వ వార్డు బాపూజీనగర్ మహిళా ఆరోగ్యసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్బన్ జిల్లా తెదెపా మహిళా ప్రధాన కార్యదర్శి మంగలక్ష్మి పాల్గొని పోలియో చుక్కలు వేసారు. జీవియంసి 51వ వార్డులో ముసిలి నాముడుపాలెంలో తెదెపా అర్బన్ సెక్రటరీ కోన చినఅప్పారావు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసారు. ఈ కార్యక్రమంలో ముసలయ్యతో పాటు ఆశ, లక్ష్మి, గౌరి తదితరులు పాల్గొన్నారు.

దోచింది దాచుకోవడానికే

దావోస్ ప్రయాణం

సీఎంపై నిప్పులు చెరిగిన బొత్స సత్యన్నారాయణ



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: రాష్ట్రంలో దోచేసినసంపదనంతా దాచుకోవడానికి, వాటిలెక్కలు చూసుకోవడానికి ప్రతి సారి ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ వెళ్తుంటారని రాష్ట్రానికి పెట్టుబడులు తేవడానిక కాదని వైసీపీ నాయకుడు బొత్స సత్యన్నారాయణ అన్నారు.ఆదివారం విశాఖ ప్రధాన పార్టీ కార్యాలయంలో మాడియాసమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వందలకోట్లు ఖర్చుపెట్టి ప్రత్యేక విమానాల్లో విదేశాలు తిరుగుతున్న చంద్రబాబు ఈనాలుగేళ్ళ కాలంలో ఒక్క పరిశ్రమనైనా రాష్ట్రానికి తెచ్చారా. తెస్తే ఎన్ని పరిశ్రమలు తెచ్చారుఎన్నికోట్ల పెట్టుబడులు వచ్చాయి.ఎంతమందికి ఉపాధి కలుగుతోంది పూర్తి స్థాయిలో ఒక శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.గణతంత్రదినోత్సవానికి హాజరుకాని ఒకేఒక ముఖ్య మంత్రి మన చంద్రబాబు అని ఎద్దేవాచేశారు.చేతకానితనాన్ని కప్పిపుచ్చు కోవడానికి చుయ్యినొప్పి,కడుపునొప్పి అని అనారోగ్యకారణాలు చెప్పడం హాస్యాస్పదమన్నారు.దుగ్గిరాజుపట్నం పోర్టుకు బదులుగా అకెడమిక్ జోన్ ఇవ్వమని ప్రదాని వద్ద మోకరిల్లడం చంద్రబాబు అవినీతి కి,స్వలా బాపేక్షకి అద్దం పడుతోందన్నారు.గడిచిన నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రయోజ నాలకోసమే బీజేపీతో పొత్తు అని చెప్పిన పెద్దమనిషి నిన్న బీజేపీకి ఒక నమస్కారం అనడాన్ని అవహేళన చేశారు.కేవలం ఓటుకు నోటుకేసు, అక్రమసంపాదన,అవినీతిపరిపాలనలను కప్పిపుచ్చుకోవడానికే ఇన్నాళుంళ బీజేపీతో పొత్తు పెట్టుకున్నారన్నారు. విభజన హామీలు పక్కనపెట్టి రాజకీయ ఆలోచనలతో,సంపాదనే ధ్యేయంగా టీడీపీ పాలనసాగుతోంద న్నారు.అవి నీతి,అక్రమ కేసులనుంచి తప్పించుకోవడానికి కేంద్రంతో పొత్తు అవసరమన్న విషయం చంద్రబాబుకు తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదన్నారు.గులిగింద గింజ సామెతగా సిఎం ఆలోచనలను జగన్ ఆపాదిస్తున్నారని, రాష్ట్ర ప్రయోజనాలు తప్ప వ్యక్తిగత అవసరాలకు కేంద్రం వద్ద మోకరిల్లాల్సిన అవసరం తమపార్టీకి గాని, జగన్‌మోహన్‌రెడ్డికి గాని లేదన్నారు. ఈమీడియాసమావేశంలో వైసీపీ నాయ కులు గుడివాడ అమర్‌నాద్,తిప్పల నాగిరెడ్డి,రవిరెడ్డి,కంపా హనక్,బోని శివరామకృష్ణ,ఫక్కి దివాకర్ ,బొద్దేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మంటే ఐక్యంగా పోరాటానికి సిద్ధంకండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: రాష్ట్రప్రయోజనాలు చేకూరడానికి నిజంగా ప్రయత్నంచేస్తే బీజేపీతో పొత్తు వీడి అఖిలపక్షాలతో కలిసి ఐక్యంగా కేంద్రం పై ఒత్తిడితేడానికి టీడీపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ తెలియజేశారు. అల్లిపురం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వేజోన్ సాధనకు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఢిల్లీ ప్రయాణిస్తూ ట్రైన్‌లో చేపట్టిన రెండు రోజుల వినూత్న నిరహార దీక్షకు సిపిఐ మద్దతు పలుకుతుందన్నారు. పీవీ నర్సింహారావు హాయంలో విశాఖకు ప్రత్యేకరైల్వే జోన్‌పై సుముఖత తెలిపారన్నారు. 2014లో రాష్ట్ర విభజనలో ఇచ్చిన అంశాలు హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. అత్యధికంగా ఆదాయం ఇస్తున్న విశాఖపట్నానికి రైల్వేజోన్ ఇవ్వవలిసిన అన్ని అర్హతలు వున్నప్పటికి కేంద్రం నీరుకార్చడం సరికాదన్నారు. ఏపీలో మూడు డివిజన్‌లు వున్నాయని, కాని ఏ ఒక్కటికి కూడాజోన్ ఇవ్వకుండా రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఇప్పటివరకు రావాలిసిన లోటు బడ్జెట్ కూడా పూర్తిగా ఇవ్వలేదని మండిపడ్డారు. చేతకాని తనంతో చంద్ర బాబు రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా నోరుమెదపడంలేదని ధ్వజమెత్తారు. దళితలకు ఎన్నికల హామీలు గుప్పించి ఎ ఒక్క దళితుడికైనా ఒక ఎకరం భూమి ఇచ్చారా అని ప్రశ్నించారు. దళితలపై రాష్ట్రంలో అనేక దాడులు జరుగుతన్నప్పటికి వారి రక్షణకు ఎటువంటి చర్యలు తీసుకోలే దన్నారు. వారిని మభ్యపెట్టేందుకు ఇప్పుడు దళిత తేజం పేరిట కార్యక్రమానికి సిద్ధమవుతున్నారన్నారు. మరోపక్క ప్రతిపక్ష నేత జగన్ ప్రత్యేకహోదా ఇస్తే బీజేపీతో పొత్తుపెట్టు కుంటా మనడం హాస్యస్పదమన్నారు. అధిక సంఖ్యలో ఎంపీలు వున్న టీడీపీ పొత్తు పెట్టుకుంటేనే ఇవ్వని హోదా, మీ పార్టీనుండి అనేకమంది నాయకులు టీడీపీ కి వలస పోయారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ స భ్యులు జేవీ.ప్రభాకర్, విమల, నగరకార్యదర్శి మరుపల్లి పైడిరాజు పాల్గొన్నారు.

పాదయాత్రలను విజయవంతం చేయండి

డాక్టర్ మళ్ల విజయప్రసాద్



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : వైఎస్సార్సీపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర 1000 కిలోమీటర్ ల మైలురాయిని దాటి దాటిన సందర్భంగా నగరంలో పలు నియోజకవర్గాలలో పాదయాత్రలను చేపడు తున్నట్టు వైఎస్ఆర్‌సీపీ నగర అధ్యక్షుడు విజయ డాక్టర్ మళ్ల విజయప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా సీతంపేట క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశమైనారు .అలాగే ఈ నెల 30 న వార్డు కమిటీలు అనుబంధ సంస్థల కమిటీలను కో ఆర్డినేషన్ కమిటీలతో కలసి త్వరితగ తిన పూర్తి చేయాలని సందర్భంగా ని పేర్కొన్నారు .29న దక్షిణ నియోజకవర్గంలో జగదాంబ కూడలి నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు పాదయాత్ర జరుగుతుందని అలాగే ,పశ్చిమ నియోజ వర్గంలో కంచరపాలెం నుండి పాత ఐటీఐ కూడలి వరకు ,ఉత్తర నియోజక వర్గం నుండి ఊర్వశి జంక్షన్ నుంచి తాడిచెట్లపాలెం జంక్షన్ వరకు ,తూర్పు నియోజవర్గం అప్పుఘర్ జంక్షన్ నుంచి వాల్తయిర్ డిపో వరకు ,గాజువాక నియోజకవర్గం నుండి పాత గాజువాక నుండి కొత్త గాజువాక వరకు జరుగునని ,పెందుర్తి నియోజక వర్గంలో పెందుర్తి వైఎస్ఆర్ విగ్రహం నుంచి సుజాతనగర్ వరకు జరుగు నని ,భీమిలి నియోజకవర్గం నుండి సంగివలస నుండి చిట్టివలస వరకు పాదయా త్రలు జరుగునని ఈ సందర్భంగా తెలిపారు . ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు తైనాల విజయకుమార్ , అదీప్ రాజ్ ,గుడివాడ అమర్నాథ్ సత్తి రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

2న ఏపీఎస్‌సీఆర్‌టీసీ రాష్ట్ర స్థాయి మహిళా సదస్సు

29, 30 తేదీలలో కార్మిక సమస్యలపై రిలేదీక్షలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: గుంటూరులో ఫిబ్రవరి2న నిర్వహిం చనున్న ఏపీఎస్ఆర్‌టీసీ రాష్ట్రస్థాయి మహిళా సదస్సు తరలిరావాలని ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శ్రీనువాసు పిలుపు నిచ్చారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావే శంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, ప్రత్యేక అతిథిగా డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఏపీఎస్ఆర్‌టీసీ వీసీ అండ్ ఎండీ యం. మాలకొండయ్య హాజరౌవుతారని వెల్లడించారు. ఈ మహిళా సదస్సుకు 128 డిపోలనుండి భారీ స్థాయిలో మహిళలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సులో ఆర్‌టీసీలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. పరిష్కారాల మార్గాలు తీర్మానం చేసి ఎన్ఎంయూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. అలాగే ఈ నెల 29, 30 వతేదీలలో కార్మికుల సమస్యలపై రెండు రోజుల రిలేనిరహా ర దీక్షలు చేపట్టానున్నామని వెల్లడించారు. ఆర్‌టీసీ కార్మికులకు తక్షణం నూతన పే స్కేలు అమలు చేయాలని, 2013 పే స్కేలు అరియర్స్‌కు ఇచ్చిన బాండ్సును రద్దు చేసి నగదు ఇప్పించాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యలు, డిమాండ్‌లపై పోరాటం చేయనున్నామన్నారు. పరిష్కారం అవ్వని యెడల సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్ఎంయూ నాయకులు పీవీవీ మోహన్, శ్రీనువాస్‌రాజ్, ఎంవీఆర్ మూర్తి, బీ. అప్పారావు, పి. నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ బినామీ లూలూ సంస్థ

- విశాఖలో భారీ అవినీతి
- చట్ట విరుద్ధంగా భూకేటాయింపు
- వంశీకృష్ణ శ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న వంశీకృష్ణ

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: ఏపీఐఐసీ ఆధ్వర్యంలో వున్న రూ.905 కోట్ల విలువచేసే 12.52 ఎకరాల ప్రభుత్వభూమిని అప్పనంగా కాజేసేందుకు సిఎం చంద్రబాబు నాయుడు, తనయుడు లోకేష్ పథకం వేశారని వైసీపీ తూర్పునియోజకవర్గసమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం మద్దిలపాలెం పార్టీకార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీచ్‌రోడ్డులో వున్న అత్యంత ఖరీదైన భూమిని అభివృద్ధిపేరిట కొచ్చికు చెందిన లూలూసంస్థకు కట్టబెడు తున్నారని,దీనిలో నారా లోకేష్‌కు భాగస్వామ్యం వుందన్నారు. ఈస్థలంలో షాపింగ్‌మాల్స్, కన్వెన్షన్ సెంటర్,రిక్రియేషన్ క్లబ్‌ల నిర్మాణానికి ప్రతిపాదన చేశారన్నారు.ఈ స్థలాన్ని ఆనుకుని వున్న సిఎంఆర్ గ్రూప్‌కు చెందిన సుమారు 3.40 ఎకరాల స్థలాన్ని సిఎంఆర్ అధినేతను బెదిరించి తీసుకుని దీనికి ప్రత్యామ్నాయంగా నగరంలో మూడు ప్రాంతాల్లో 4.84 ఎకరాల భూమిని కేటాయించారన్నారు.ఈ భూమార్పిడి విధానం వలన రాష్ట్ర ఖజానాకు రూ.171.27కోట్ల గండి పడుతోందన్నారు. భూమికి కేపిటల్ గెయిన్స్, స్టాంప్ డ్యూటీ,రిజిస్ట్రేషన్ ఫీజు సర్కారే చెల్లించడం దారుణమన్నారు.ఇలా ప్రైవేటు సంస్థ నుంచి తీసుకున్నభూమిని మరో ప్రైవేటు సంస్థ అయిన లూలూ సంస్థకు అప్పగిస్తున్నారన్నా రు.ప్రభుత్వమే ఒకప్రైవేటు సంస్థ నుంచి భూమి తీసుకుని మరో ప్రైవేటు సంస్థకు అప్పగించడం దేశంలోనే ఇది తొలిసారని ఇలా ఎక్కడా జరగలేదన్నారు. ఈ వ్యవహారంలో న్యాయ శాఖ.జిల్లా కలెక్టర్ ఇచ్చిన అభ్యంతరాలను బేఖాతరు చేసి చంద్ర బాబు ఒంటెద్దుపోకడితో వ్యవరించడంతగదన్నారు.చట్టవిరుద్ధంగా భూముల కేటాయించడం తక్షణమే ఆపకపోతే సిఎం ఆగడాలను అడ్డుకుంటామన్నారు. అప్పటికీ ఆపకపోతే కోర్టును ఆశ్రయించైనా విశాఖలో వున్న ప్రభుత్వ భూములను కాపాడు కుంటామన్నారు.ఈ వ్యవహారంలో సిఎం చంద్రబాబు స్వయంగా బేరసారాలు చేశారని, అతనే కొచ్చివెళ్ళి లూలూ ప్రతినిధులతో మాట్లాదారన్నారు.గతేడాది జూలై 19తేదీన సిఎం ఆర్‌తో సంప్రదింపులు జరిపారని తెలిపారు.ఈ వ్యవహారంలో వందలకోట్లు చంద్రబాబు,లోకేష్ చేతుల్లోకి వెళ్ళాయన్నారు. గతంలో దసపల్లా భూముల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించారని గుర్తుచేశారు. నిజాయితీ పరుడుగా పేరుగాంచిన విశాఖ పోలీస్ కమిషనర్ యోగానంద్ విధి నిర్వహణలో అసమర్థుదన్నారు. నగరంలో వరుస హత్యలు జరగుతూ,లా అండ్ ఆర్డర్ అదుపు తప్పుతున్నా సీపీ పట్టించుకోవడం లేదన్నారు.నగరంలో కోడిపందాలు,రేస్‌క్లబ్‌లు నిర్వహణ జరుగుతున్నా కనీసం పట్టించు కోకపోవడమేంటన్నారు.ఈ జూదాలవలన యువత తప్పుత్రోవ పట్టి నగరంలో నేరాలు పెరుగుతున్నాయన్నారు.రేస్‌క్లబ్‌కు మరల మూడు సంవత్సరాలు పొడిగించారని తక్షణమే రేస్‌క్లబ్ మూసివేయకపోతే ఆందోళన చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలలో మాజీ కార్పొరేటర్లు పేర్ల విజయచందర్, నడింపల్లి కృష్ణంరాజు,వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి జి రవిరెడ్డి, అధికార ప్రతినిధి పీతల మూర్తియాదవ్,ఎస్‌సీసెల్ అధ్యక్షుడు బోని శివరా మకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయండి

మత్స్యకార నాయకుల డిమాండ్



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: నిత్యం ప్రాణాలతో పోరాడుతూ సముద్ర సంపదపై ఆదారపడి వున్న మత్స్యకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఇచ్చిన హామిలను .తక్షణమే అమలు చేయాలని మత్స్యకార నాయకులు, మాజీ కార్పొరేటర్ బుద్దా నీలకంఠం డిమాండ్ చేశారు. మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి చేపట్టిన రిలేనిరహార దీక్షలు 32వ రోజుకు చేరుకుంది. .మ్యానిఫెస్టోలో చంద్రబాబు 58 పేజీలతో 638 హామీలు ఇచ్చారన్నారు. కాని ఏ వర్గానికి కూడా పూర్తిగా ఇచ్చిన హామిలు నేరవేర్చకుండా మోసం చేశా రన్నారు. మత్స్యకారులకు ఎస్టీల్లో చేర్చుతామని, వారి పిల్లల చదువ కునేందుకు ప్రత్యేక పాఠశాలలు, తీరప్రాంతాలల్లో భూములు ఇస్తామని, రు ణాలు అందిస్తామని హామిలు గుప్పించి, వారిని ఓటు బ్యాంకుగా వాడుకున్నారని ఆరోపించారు. నేడు టీడీపీ మ్యానిఫెస్టోలో పెట్టి మత్స్యకార దినోత్సవంలో బహిరంగంగానే మాట ఇచ్చి బోయ, వాల్మికిలను ఎస్టీల్లో చేర్చి మత్స్యకారులను విస్మరించడం అన్యాయమన్నారు. . ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు గరికిన గౌరీ పేర్ల విజయచంద్ర, మత్స్యకార నాయకులు అల్లిపిల్లి యల్లాజీ,పీసీ అప్పారావు, కొ ఆర్డినేటర్ మూగి సూర్యనారాయణ, గంటా నూకరాజు, కదిరి అప్పారావు, చొడిపిల్లి సూర్యనారాయణ, చింతపల్లి పోతురాజు, చింతకాయల శ్రీను, బుద్దా సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) Everyday NewsPapers App


సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
విశాఖపట్నం
సోమవారం 29-1-2018

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు
మాఘమాసం
శుక్లపక్షం
శు. త్రయోదశి రా. 1:54 వరకు
ఆరుద్ర 10:55 వరకు
వర్జ్యం ప. 9:01 నుండి 10.38 వరకు
దు.ము: మ. 2-31 నుండి 3-33 వరకు
రా.కా: ఉ.7-52 నుండి 4-24 వరకు

'గణతంత్ర' స్ఫూర్తికి సముచిత సమీక్షా సమయం


మన దేశం శతాబ్దుల 'దాస్యగ్రహణం' నుంచి విముక్తమైన తరువాత రచించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చి అరవై ఎనిమిది ఏళ్లు అయింది. అరవై తొమ్మిదవ 'గణతంత్ర దినోత్సవం' అందువల్ల స్మృతుల సమాహారం, సమీక్షా సమయం.. అరవై ఎనిమిది ఏళ్లు సుదీర్ఘ చరిత్ర కలిగిన మన జాతీయ జీవనం అత్యంత తక్కువ సమయం. కానీ డెబ్బయి ఏళ్లకు పూర్వం మళ్లీ సర్వ స్వతంత్ర దేశంగా అవతరించే వరకు అనేక శతాబ్దుల పాటు మన జాతి విదేశీయ బీభత్స దురాక్రమణ మూకలతో సంఘర్షణ సాగించవలసి వచ్చింది. ఈ సతత సంఘర్షణ కారణంగా మన దేశంలోని వివిధ క్షేత్రాలలో ప్రగతి వికాసం మోడువారింది. వంచనతో గెలిచిన విదేశీయులు శతాబ్దులపాటు మన నెత్తినెక్కి కూచుని, మన దేశాన్ని కొల్లగొట్టు కొనిపోయారు. గజనీ మహమ్మద్ నుంచి మౌంట్‌బాటెన్ వరకూ అరబ్బులు, తురుష్కులు, ఖిల్జీలు, తుగ్లక్‌లు, మొఘలాయిలు, బుడతకీచులు, ఫ్రెంచి, డచ్చి, పరంగీ వంటి విదేశీయ జాతులు మనదేశాన్ని కొల్లగొట్టారు. చివరిగా వచ్చిన ఆంగ్లేయులు దేశమంతా తిష్ఠవేసి భారత జాతీయ స్వభావాన్ని చెరిచారు. భౌగోళిక స్వరూపాన్ని ముక్కలు చేశారు! అఖండ భారత్ నుంచి వివిధ సమయాలలో వివిధ భూభాగాలు విడిపోయాయి. పాకిస్తాన్ ఏర్పడడం పరాకాష్ఠ. అందువల్ల బ్రిటన్ సామ్రాజ్యవాద మూకలు మన దేశం నుంచి నిష్క్రమించేసరికి మనదేశం దొంగలు దోచిన ఇంటిని తలపిస్తూ దారిద్ర్యగ్రస్తమైంది. సాంస్కృతిక పరాజయభావగ్రస్తమై ఉంది. అలాంటి దుస్థితి నుంచి మళ్లీ ప్రాధాన్యం కలిగిన దేశంగా మనదేశం అంతర్జాతీయ పరిగణనను పొందడం మన రాజ్యాంగ ప్రక్రియ విజయవంతమౌతుందదానికి నిదర్శనం. మనదేశంతో పాటు విదేశీయ దాస్యం నుండి విముక్తమైన దేశాలు, అనేక ఇతర దేశాలు వివిధ రకాల 'నియంతృత్వ' పాశవిక పరిపాలనలకు బలి అవుతున్నాయి, మనదేశం ఈ అరవై ఎనిమిది ఏళ్లలో అత్యంత పరిణత ప్రజాస్వామ్య వ్యవస్థగా అంతర్జాతీయ ఆదర్శం కావడం మన రాజ్యాంగ విజయం.. వైవిధ్యాలను విధ్వంసం చేస్తున్న అనాగరిక మతోన్మాద రాజ్యాంగ వ్యవస్థలు అనేక దేశాలలో కొనసాగుతుండడం వర్తమాన వైపరీత్యం. సర్వమత సమభావ రాజ్యాంగ వ్యవస్థకు అవశేష భారత్ సజీవరూపంగా విలసిల్లుతుండడం యుగయుగాల 'అఖండ భారత' స్వభావానికి సనాతనమైన సాక్ష్యం. తిండిగింజలు లేక అర్ధాకలితో అల్లాడిన బ్రిటన్ ముక్తభారతం అరవై ఎనిమిది ఏళ్లలో ఇతర దేశాల ఆకలి తీర్చగల 'అన్నపూర్ణ'గా మళ్లీ ఎదగడం మన 'రాజ్యాంగ' వ్యవస్థ ఘన విజయం. సనాతన భారత జాతీయ ప్రస్థానక్రమంలో 'గణతంత్ర దినోత్సవం' చెఱగని స్మృతులకు సముత్కర్ష చిహ్నం... నిరంతరం ప్రస్ఫుటిస్తున్న ప్రగతికి సముజ్జ్వల దర్పణం! ఈ స్మృతులు శతాబ్దులపాటు స్వజాతీయులు విదేశీయ దురాక్రమణకు వ్యతిరేకంగా జరిపిన సంఘర్షణతో ముడివడి ఉన్నాయి.. ఈ ప్రగతి యుగయుగాలుగా కొనసాగుతున్న భారతీయుల జీవన ద్యుతి! ప్రపంచంలో అతి ప్రాచీన జాతి భారతజాతి - అన్నది నిరాక రింపజాలని సనాతన సత్యం.. 'సనాతనం' అంటే 'శాశ్వతమైనది', పాతబడి పోయినది కాదు! భారత జాతీయ సనాతనత్వం విశ్వవ్యవస్థ సనాతనతత్త్వానికి ప్రతిబింబం కావడం ఆద్యంత రహితమైన చరిత్ర. బ్రిటన్ దాస్యవిముక్త భారత్ రచించుకున్న రాజ్యాంగానికి ఈ చరిత్ర నేపథ్యం, ఈ స్మృతులు నేపథ్యం.. 'సృష్టి' వైవిధ్యాల సమష్టి, ఈ వైవిధ్యాల వైరుధ్యం లేదు, సమన్వయం ఉంది, సమాన లక్ష్యం నిహితమై ఉంది. 'స్వరూప' వైవిధ్యాల మధ్య అద్వితీయ 'స్వభావం' విస్తరించి ఉండడం విశ్వవ్యవస్థ! భారతజాతి అనాదిగా ఈ విశ్వగత వాస్తవాన్ని జీవన సత్యంగా ఆచరణాత్మకం చేసుకోగలిగింది! అందువల్లనే 'భరతజాతి' అనాదిగా అసంఖ్యాక వైవిధ్యాల సమన్వయ సంపుటంగా మారింది! స్వరూపాలు అసంఖ్యాకమైనప్పటికీ స్వభావం ఒక్కటి కావడం మన జాతీయ విశిష్టత! మత, భాష, సంప్రదాయ, ఆహార, ఆహార్యాలు, ఆలోచనలు, ఆలోకనలు, ప్రాంతాలు, జనసముదాయాలు, శీతోష్ణ పర్యావరణ ప్రవర్తనలు అనేకానేకం ఉన్నప్పటికీ 'సంస్కృతి' మాత్రం ఒక్కటే, జాతి మాత్రం ఒక్కటే! వైరుధ్యం లేని ఈ వైవిధ్యాలకు మన 'జాతి' నిరంతరం ప్రతీక, మన రాజ్యాంగం ప్రతీక!! ఇలాంటి రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోగలగడం యుగయుగాల మన జాతీయ స్వభావానికి పునరావృత్తి! సర్వ వైవిధ్య సమభావం ప్రజాస్వామ్యం.. మన ప్రజాస్వామ్య వికాసం మనం సాధించిన మౌలిక రాజ్యాంగ విజయం! అతి ప్రాచీనకాలంలోనే మనదేశంలో అట్టడుగు స్థాయిలో 'ప్రజాస్వామ్యం' వికసించింది! గ్రామసభలను ఎన్నుకున్న చరిత్ర మనకుంది. ఈ 'గ్రామసభల' ద్వారా జన పదాలలో 'గణతంత్ర' వ్యవస్థ, వ్యవస్థలు ఏర్పడినాయి! 'వంశపారంపర్య పాలకులు' లేని జనపదాలలోను, 'వంశపారంపర్య పాలకులు' ఉండిన జనపదాలలోను కూడ 'జనవాక్యంతు కర్తవ్యం' - ప్రజల మాట మేరకు పాలన జరగాలి - అన్న 'గణతంత్ర' స్ఫూర్తి వికసించింది, 'జనతంత్రం' స్ఫూర్తి విస్తరించింది! ప్రాచీన స్వయంసమృద్ధ గ్రామ వ్యవస్థ ఈ 'జనతంత్రం', ఈ 'గణతంత్ర'.. మహాత్మాగాంధీ ప్రస్తావించిన 'గ్రామ స్వరాజ్యం' ఇదే! అరవై ఎనిమిది ఏళ్లలో ఈ అట్టడుగు స్థాయి 'ప్రజాస్వామ్యం' ఎంతమేరకు వికసించిందన్నది మన రాజ్యాంగ విజయానికి గీటురాయి కావాలి! బాబూ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ సభకు అధ్యక్షుడు, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ప్రదాయకుడు! ఇలాంటి మహనీయులు ఆశించిన ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రాంతీయ జాతీయ స్థాయిలో పల్లవించి పరిమళిస్తోందా? అట్టడుగు పంచాయతీ స్థాయిలో ఫలిస్తోందా?? ఈ ప్రశ్నలకు సమాధానం అవును.. కాదు.." భారతీయ 'యోగం' అంతర్జాతీయ ఉత్సవం కావడం 'రాజ్యాంగ' విజయం!

అనేక యుగాల చారిత్రక భారతావనికి
రాజ్యాంగ భావం లేదా?



మన రాజ్యాంగ వ్యవస్థ చరిత్ర బ్రిటన్ దురాక్రమణదారులు రూపొందించిన 'రౌలట్' రెగ్యులేటరీ' చట్టాలతో మొదలౌతోందన్న కృత్రిమ పాఠాలను మన విద్యాలయంలో బోధించడం కొనసాగుతున్న భావదాస్యానికి సాక్ష్యం! ఇంటిలో తిష్ఠవేసి ఇంటిని కొల్లగొట్టిన 'దొంగలు' ప్రచారం చేసిన అబద్ధాలను దొంగలు వెళ్లిపోయిన తరువాత కూడా ఇంటిలోనివారు నమ్ముతుండడం ఈ భావదాస్యానికి చిహ్నం! ఆంగ్లేయులు మన దేశానికి వచ్చి మన నెత్తినెక్కి కూర్చున్న తరువాతనే మన దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సమైక్యం ఏర్పడిందన్నది వదలని భావదాస్యం! సంస్కృత భాషా మాధ్యమ ఉన్నత విద్యాబోధనను నిర్మూలించి ఆంగ్ల మాధ్యమ బోధనను బ్రిటన్ మేధావులు మన నెత్తికెక్కించిన తరువాతనే మనకు రాజ్యాంగ భావం ఏర్పడిందన్న భ్రాంతికి ఈ భావదాస్యం కారణం! ఇలా 'రాజ్యాంగం' ఏర్పడిన నాటినుంచి మాత్రమే మన దేశం ఒక 'జాతి'- నేషన్‌గా ఏర్పడిందన్నది బ్రిటన్ భావదాస్యం మనకు బోధించిన, బోధిస్తున్న వక్ర చరిత్ర.. అందువల్లనే మన దేశ ప్రజలు చరిత్రలో మొదటిసారిగా ఒక 'జాతి'గా ఏర్పడుతున్నట్టు బ్రిటన్ దురాక్రమణ కొనసాగించిన కాలంలో మన పండితులు విశ్వసించారు! సురేంద్రనాథ బెనర్జీ వంటి మేధావి, కాంగ్రెస్ ఉద్యమ సంస్థ నాయకుడు 19వ శతాబ్ది చివరిలో 'రూపొందుతున్న జాతి'- ఏ నేషన్ ఇన్ ది మేకింగ్- అన్న ఆంగ్ల పరిశోధన పత్రాన్ని వెలువరించాడు! అలా అప్పుడు 'రూపొందుతుండిన జాతి' బ్రిటన్ రాజకీయ దాస్య విముక్తి చెందిన తరువాతనే ఒక జాతిగా ఏర్పడిపోయిందన్నది బ్రిటన్ కల్పిత కృతక చరిత్ర.. "అదేమయ్యా మా జాతి యుగయుగాలుగా ఉంది, ప్రపంచంలోనే అతి ప్రాచీనమైన జాతి మాది.. ఇపుడు కొత్తగా జాతిగా ఏర్పడడం ఏమిటి?" అన్న ప్రశ్నకు "నిజమే మీది పాత దేశం, కానీ మేము మీ దేశంలో దొరబడేవరకు మీకు సమీకృత రాజ్యాంగం లేదు. రాజ్యాంగం ఏర్పడడంలో మాత్రమే ఒక దేశ ప్రజలు 'జాతి'గా ఏర్పడుతారు. అందువల్ల మీది కొత్త జాతి" అని బ్రిటన్ వారు చెప్పిపోయారు! మన రాజకీయ నాయకులలోని మేధావులలోని అధికాధికులు తలలను ఊపారు! వారి తలలలో వారి బౌద్ధిక వారసుల తలలు ఇప్పటికీ తన్మయత్వంతో ఊగుతూనే వున్నాయి! "ఆహా బ్రిటన్ దొరలు వచ్చి మా దేశాన్ని సమైక్యం చేశారు. మమ్మల్ని ఒక జాతిగా తీర్చిదిద్దిపోయారు" అన్నది ఈ తన్మయత్వం! మన పుస్తకాలను విదేశీయ జిహాదీలు వెయ్యేళ్లపాటు తగులబెట్టారు! కానీ మన పుస్తకాలను మళ్లీ మళ్లీ మనం వ్రాసుకున్నాము, మస్తకాలలో నిక్షిప్తమైన చరిత్రను మళ్లీ మళ్లీ వ్రాసుకోగలిగాము. బ్రిటన్ ప్రభువులు విద్యావేత్తలు మన మస్తకాలను తగులబెట్టిపోయారు. ఫలితంగా అతి ప్రాచీనమైన అనాదిగా వున్న మన రాజ్యాంగ చరిత్రను మన జాతీయ చరిత్రను మనం మరచిపోయాము. అందువల్ల మన రాజ్యాంగ చరిత్ర క్రీస్తుశకం పదిహేడవ పద్దెనిమిదవ శతాబ్దాలనాటి 'రౌలట్' చట్టాలతో, రెగ్యులేటరీ చట్టాలతో మొదలయింది. ఈ 'చరిత్ర' ప్రకారం మన 'జాతి' వయస్సు కేవలం డెబ్బయి ఏళ్లు.. యుగయుగాలుగా మహాయుగాలుగా మన్వంతరాలుగా మన దేశం ఒక 'జాతి'గా వికసించిందని మనవారు వ్రాసిన మన చరిత్ర చెబుతోంది. అందువల్ల అనాదిగా 'జాతి' కేవలం డెబ్బయి ఏళ్లకు పూర్వం 'జాతి'గా అవతరించడం ఏమిటి?? ఈ జాతీయ చరిత్రను బ్రిటన్ వారు ఐరోపా వారు అంగీకరించలేదు కాబట్టి.. తమకు ఓటిపోయిన తమ 'పాలన'లో మగ్గుతున్న 'భరతజాతి'కి ఇంత సుదీర్ఘ చరిత్ర ఉందని అంగీకరించడం బ్రిటన్ దురాక్రమణ మూకలకు 'నామోషీ'! అందువల్ల వాల్మీకి వేదవ్యాసుడు వంటి వారు వ్రాసిన 'ఇతిహాసాన్ని' వాస్తవమని బ్రిటన్ వారు అంగీకరించలేదు. ఈ భారత జాతీయ చరిత్ర మొత్తం 'కల్పన' - మిథ్ అని వారు నిర్ధారించేశారు. ఆపై కొత్త చరిత్ర వ్రాశారు! విలియం జోన్స్, సపోర్టా, రాప్సను, మాక్స్‌ముల్లర్ వంటి పాశ్చాత్యులు ఈ కొత్త చరిత్రకు విధాతలు. బ్రిటన్ చరిత్రను జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ వ్రాయిస్తే ఎలా ఉంటుంది? రావణాసురుడు రామాయణాన్ని వ్రాస్తే ఎలా వుంటుంది? అలా తయారయింది మన చరిత్ర! బావిలోని కప్పల వంటి ఐరోపా వారికి దాదాపు వేయేళ్ల క్రితం వరకు 'జాతి'- నేషన్ - అంటే ఏమిటన్నది తెలీదు, సంస్కృతి లేదు, సమీకృత రాజ్యాంగ వ్యవస్థలు లేవు! వారికి అవగాహనకు వచ్చిన గొప్ప విషయం 'నాగరికత'- సివిలిజేషన్! నగరాలుగా ఏర్పడినారు! ఒక నగరం ఒక దేశం! ఒక నగరం వాడు ఇతర నగరాలను జయించడం వారికి తెలిసిన సామ్రాజ్యం! ఇలా కేవలం రాజకీయానికి ఆర్థిక లాభానికి ముడివడిన ఐరోపా ప్రగతి 'బావి'కి పరిమితమైంది! కానీ ఐరోపా 'కప్ప'లకు భారతదేశంలో మహాప్రవాహ దర్శనమైంది! మహాసముద్ర దర్శనమైంది! అందువల్ల భారత జాతీయ మహానదిని తమకు అవగాహన ఉన్న 'బావి'లోకి ఇరికించడానికి 'గెలిచిన' బ్రిటన్ ముష్కరులు యత్నించారు!! తమ అజ్ఞానమే సకల విజ్ఞానమని భావించిన దురహంకారం 'ఐరోపా'ను శతాబ్దుల పాటు ఆవహించింది. అందువల్లనే 'యుగాల'ను అధిగమించిన అనంత భారత జాతీయ చరిత్రకు ఐరోపావారు 'వేల ఏళ్ల'లోకి కుదించారు! ఇలా కుదించిన తరువాత కూడా భారత జాతీయ చరిత్ర తమ చరిత్ర కంటే అతి ప్రాచీనమైనదని, సుదీర్ఘమైనదని బ్రిటన్ వారు ఐరోపావారు అంగీకరించక తప్పలేదు. అందువల్ల, "మీ దేశం ప్రాచీనమైనదే కాని మీరింకా ఒక 'జాతి'గా ఏర్పడలేదు. మీ దేశం మా దేశంకంటే ప్రాచీనమైనది కాని మా జాతి మీ జాతికంటే ప్రాచీనమైనది.. మీకు ఇంకా రాజ్యాంగం ఏర్పడలేదు, చరిత్రలో ఎపుడు కూడా మీ దేశానికి మొత్తం వర్తించిన రాజ్యాంగ వ్యవస్థ లేదు. మీకు రాజ్యాంగం ఏర్పడిన తరువాత మీరు 'జాతి'గా ఏర్పడనున్నారు.." అన్నది బ్రిటన్ విద్యా వ్యవస్థ మనకు నేర్పిన పాఠం. బ్రిటన్ వ్యతిరేక స్వాతంత్ర్య సమరాన్ని తొలిసారిగా ఒక జాతిగా ఏర్పడడానికి భారతీయులు జరిపిన 'జాతీయ ఉద్యమం'గా చిత్రీకరించడం ఈ పాఠం.. ఇందుకు వీలుగా "రాజ్యాంగ వ్యవస్థ ఉన్న స్వతంత్ర దేశం మాత్రమే జాతి.." అన్న కొత్త అర్థాన్ని బ్రిటన్ మేధావులు కనిపెట్టారు, మన మేధావులలో అధికాధికులు తలలు ఊపారు! అందువల్ల 'జాతి'గా మన వయస్సు కేవలం డెబ్బయి ఏళు అన్నది విద్యాధిక సమాజంలో నిహితమైన అవగాహన.. అంతకు పూర్వం మనం ఒక 'జాతి' కాదట! ఇంతటి పచ్చి అబద్ధాన్ని 'వాస్తవ చరిత్ర'గా పాఠాలు చెప్పుకొని మురిసిపోతున్న మనం సిగ్గుపడాలి! 'జాతి' ఏర్పరచుకోగలిగిన అనేక వ్యవస్థలలో రాజ్యాంగ వ్యవస్థ కూడా ఒకటి- ఇదీ భారతీయులు చెప్పిన పాఠం! ఒక జాతి రాజ్యాంగాన్ని నిర్మించుకొంటుంది, మరోజాతి నిర్మించుకోలేకపోవచ్చు! రాజ్యాంగ వ్యవస్థ ఇలా జాతీయతలో భాగం, రాజ్యాంగ వ్యవస్థ మాత్రమే 'జాతి'కి ప్రాతిపదిక కాజాలదు. 'జాతీయత'ను 'జాతి'ని ధ్రువీకరించే అనేక జీవన విభాగాలలో రాజ్యాంగ వ్యవస్థ ఒకటి! ఒక జనసముదాయం కాని, అనేక జన సముదాయాలు కాని ఒక జాతి- నేషన్‌గా ఏర్పడడానికి మౌలిక ప్రాతిపదిక తమ అస్తిత్వానికి ఆధారమైన భూమి పట్ల వారిలో సహజంగా నిహితమైన మాతృభావం! అందువల్ల "మాతా భూమిః పుత్రోహం పృథివ్యాః" యుగాలకు పూర్వం భారతీయులు ఎలుగెత్తినప్పటినుంచి భారతీయులు లేదా హిందువులు ఒక జాతిగా ఒకే జాతిగా ఏర్పడి ఉన్నారు! అందువల్లనే 'భూమి తల్లి -నేను ఆమెకు బిడ్డను' అని భావించిన భారతీయులు ఈ దేశం ప్రజలు. ఆ 'ప్రజలు జాతి' - 'రాష్ట్రం ప్రజా'! మతాలు భాషలు విద్యలు వ్యవసాయాలు వాణిజ్యాలు రాజ్యాలు రాజ్యాంగాలు 'జాతీయత'లోని అనేక వైవిధ్యాలు.. కానీ ఈ ఒక్కదానితో జాతి ఏర్పడదు.. బ్రిటన్ విముక్త భారతజాతి మరోసారి రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుంది. ఈ విముక్తికి డెబ్బయి ఏళ్ళు, ఈ రాజ్యాంగానికి అరవై ఎనిమిదేళ్ళు.. కానీ ఈ జాతికి వయస్సు అనేక యుగాలు! ఇలా సమీకృత రాజ్యాంగ వ్యవస్థ ఏర్పడడం ఈ జాతి చరిత్రలో ఇది మొదటిసారి కాదు! యుగాల తరబడి భారతజాతి అనేకసార్లు సమీకృత రాజ్యాంగ వ్యవస్థను ఏర్పరచుకొంది, అనేకసార్లు ఈ సమీకృత రాజ్యాంగ వ్యవస్థ విచ్ఛిన్నమైంది! కారణాలు వేరు వేరు.. ఆకాశం నుంచి అవతరించిన గంగ- వాన చినుకు- స్వచ్ఛంగా వుంది. కానీ క్రమంగా కలుషితం అవుతోంది! మళ్లీ మళ్లీ 'స్వచ్ఛ గంగ' అవతరించింది, అవతరిస్తూనే వుంటుంది!

బుద్ధుడు సందేశాలు



అసూయ, ఆత్మస్తుతి మనిషిని అపవిత్రుడిని చేస్తాయి

తండ్రి పట్ల అమర్యాదగా వ్యవహరించడం తప్పుగదా! ఆయన ఈసడించడం దోషమవు తుంది తథాగతుడు కఠోర ఉపవాస వ్రతాల ద్వారా శరీరాన్ని శుష్కింపజేయడం వల్ల మోక్షం రాదాని భావించాడు. అలాగని లౌకిక భోగాలలో మునిగి తేలి, సమృద్ధిగా జీవించాలని ఆయన అభిప్రాయం కాదు. తథాగతుడు మధ్యే మార్గాన్ని కనుగొన్నాడు

" భిక్షువులారా! ప్రపంచాన్ని త్యజించిన వారిని అనుసరించకూడదని రెండున్నాయి ఒకటి భోగలాలస, శరీరాన్ని అతిగా సుఖపెట్టడం. అది సన్యాసులకు తగని పని అలాగే శరీరాన్ని అతిగా కష్టపెట్టడం వస్తులతో మాడ్చడం దాని వల్ల బాధ పడటం తప్ప ప్రయోజనమేమీ ఉండదు. చేపలు, మాంసం తినకుండా మానివేయడం, దిగంబరంగా తిరగడం, తల గొరిగించి, గుండు చేయించడం లేదా జుట్టు పెంచి జటలు ధరించడం, ముతక కంబళ్ళు ధరించడం, శరీరానికి మన్ను పూసుకొనడం, అగ్నికి ఆహుతులివ్వడం -ఇవేమీ మనిషిని పవిత్రుడిగా చేయలేవు. భ్రమలు వీడని వానికి వీటివల్ల కలిగే లాభం శూన్యం."వేద పఠనం, పురోహితులకు దక్షిణలివ్వడం, దేవతల పేర యజ్ఞాలు చేయడం, వేడిచేతగాని, చలిచేతగాని తపశ్చర్యలు చేయడం వలన మనిషి పరిశుద్ధుడు కాడు. భ్రమలు తొలగని వానికి వీటి వలన ప్రయోజనం సిద్ధించదు. "మనిషి అపవిత్రుడయ్యేది మాంసాహారం వల్లగాదు. కోపం, మొండితనం, మూర్ఖత్వం, పిడివాదం, మోసం, అసూయ, ఆత్మస్తుతి, పర నింద, దురాలోచనలు, గర్వం, త్రాగుబోతు తనం మనిషిని అపవిత్రుడిని చేస్తాయి. అతని వర్జించి, తథాగతుడు మధ్యే మార్గాన్ని ఆవిష్కరించాడు. ఈ మార్గం అందరికీ కళ్ళు తెరిపిస్తుంది. అవగాహన కల్పిస్తుంది. మానసిక శాంతిని ఇస్తుంది. వివేకాన్ని కల్గిస్తుంది. సంపూర్ణ జ్ఞానోదయానికి సాయపడుతుంది. నిర్వాణాన్ని సుగమం చేస్తుంది. "భిక్షువులారా! అటుగాని ఇటుగాని అతిగా పోకుండా అనుసరించదగిన మధ్యే మార్గం ఏది? జ్ఞానోదయాన్ని, నిర్వాణాన్ని దరిచేర్చే తథాగతుని మధ్యే మార్గం ఏమిటో తెలుసుకోండి.

దిన ఫలాలు
సోమవారం -29-1-2018

మేషం: గృహంలో మార్పులు చేర్పులు అనుకూలిస్తాయి. ప్రైవేటు సంస్థలలోని వారికి, పారిశ్రామిక రంగంలోని వారికి పనివారితో సమస్యలు తప్పవు.

వృషభం: వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు తోటి వారితో మెలకువ అవసరం. ముందుగా ఊహించిన ఖర్చులు కావటంతో ఆర్థిక ఇబ్బందులు ఏ మాత్రం ఉండవు.

మిథునం: నూతన వ్యాపారాల్లో భాగస్వామికులను చేర్చుకునే విషయంలో పునరాలోచన ఎంతో మంచిది. విద్యార్థులు భయాందోళనలు విడనాడి శ్రమిస్తే తమ లక్ష్యం సాధించగలరు.

కర్కాటకం : కిరాణా, ఫ్యాన్సీ, పండ్ల, పూల వ్యాపారులకు అభివృద్ధి కానవస్తుంది. ఇతరులకు వాహనం ఇవ్వటంవల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. నూతన పెట్టుబడుల విషయంలో పునరాలోచన అవసరం.

సింహం : విద్యార్థులకు ఏకాగ్రతా లోపం వల్ల చికాకులు తప్పవు. స్త్రీలకు చుట్టుప్రక్కల వారితో సత్సంబంధాలు నెలకొంటాయి. సంఘంలో మీ మాటకు గౌరవం, ఆమోదం లభిస్తుంది.

కన్య: నిరుద్యోగులకు ఉపాధి పథకాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. వాహన చోదకులకు చికాకులు తప్పవు. మీ ఆలోచనలు పక్కదారి పట్టించే ఆస్కారం ఉంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలలో మెలకువ వహించండి.

తుల: ఆర్థికంగా కొంత మెరుగ్గా ఉంటుంది. మీ ఉన్నతిని చాటుకునేందుకు ధనం విచ్చలవిడిగా వ్యయం చేస్తారు. చేపట్టిన పనిలో ఆలస్యంగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు.

వృశ్చికం: మీ కుటుంబీకుల సూటిపోటి మాటల వల్ల మనస్తాపానికి గురవుతారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి లాభదాయకం.

ధనస్సు: ప్రయాణాలు, బ్యాంకింగ్ వ్యవహారాల్లో క్రమేణా నిలదొక్కుకుంటారు. మీ అజాగ్రత్తవల్ల విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. సన్నిహితుల ప్రోత్సాహం లభిస్తుంది.

మకరం: ఉద్యోగస్తులు యూనియన్ కార్యకలాపాల్లో ఆచితూచి వ్యవహరించవలసి వస్తుంది. నిరుద్యోగులకు ఆశాజనకం. విదేశీయానం కోసం చేసే యత్నాల్లో ఆటంకాలు ఎదుర్కొంటారు.

కుంభం: కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. ఆదాయం పెంచుకునేందుకు చేసే యత్నాల్లో సఫలీకృతులౌతారు. చేతివృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి.

మీనం: ఉద్యోగ, వ్యాపారాల్లో ఆటుపోట్లు ఎదుర్కోవలసి వస్తుంది. క్రయ విక్రయ రంగాలలోని వారికి అనుకూలత. ప్రేమికులకు స్థిరచిత్తం అవసరం.

ఆరోగ్యం

ఆకుపచ్చ, ఎరుపు, పసుపు, నారింజ రంగుల్లో ఉండే క్యాప్సికం నేడు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ విరివిగా లభిస్తోంది. ఇది కేవలం ఆహారంగానే కాక అనేక రకాల పోషకాలను అందించే ఔషధ పదార్థంగానూ మనకు ఉపయోగపడుతుంది. వివిధ అనారోగ్యాల బారి నుంచి కూడా మనల్ని రక్షిస్తుంది. దీన్ని మన ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కలిగే లాభాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం. క్యాన్సర్, పెప్టిక్ అల్సర్, స్త్రీలలో రుతు సంబంధ సమస్యలు, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా చూడడంలో క్యాప్సికం బాగా పనిచేస్తుంది. నొప్పులు, వాపులను తగ్గించే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, అనాల్జెసిక్ గుణాలు ఇందులో ఉన్నాయి. ప్రధానంగా ఆర్థరైటిస్ ఉన్న వారు క్యాప్సికంను తీసుకుంటే నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.


విటమిన్ సి, ఎ, బి1, బి2, బి3, బి5, బి6, బి9, ఇ, కెలతోపాటు డైటరీ ఫైబర్, కాల్షియం, ఐరన్, మాంగనీస్, పాస్ఫరస్, పొటాషియం, జింక్ వంటి ఖనిజాలు క్యాప్సికంలో సమృద్ధిగా ఉంటాయి. దీంట్లో ఉండే ఆల్కలాయిడ్స్ యాంటీ ఆక్సిడెంట్ల లాగా పని చేస్తాయి. క్యాప్సికంలో ఉండే ట్యానిన్లు జీర్ణ సంబంధమైన సమస్యలను తొలగిస్తాయి. డయేరియా, డిసెంట్రీ వంటి అనారోగ్యాలకు ఉపశమనాన్ని కలిగిస్తాయి.



క్యాప్సికంతో ప్రయోజనాలు

జీర్ణాశయ పొరను సురక్షితంగా ఉంచుతాయి. పలు రకాల క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా పనిచేసే ఔషధ కారకాలు క్యాప్సికంలో ఉన్నాయి. ఇవి ట్యూమర్లను పెరగనీయకుండా చూస్తాయి. ప్రోస్టేట్, గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌లు ఉన్నవారు క్యాప్సికంను తరచూ తీసుకుంటే కొంత ఫలితం ఉంటుంది. క్యాప్సికంలో ఉండే ఫ్లేవనాయిడ్లు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. ఆయా అవయవాల్లో ఉండే కణాలకు ఆక్సిజన్ సక్రమంగా అందేలా చూస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్ఠం చేస్తాయి.

చరిత్రలో జనవరి 29



అంతర్జాతీయ పజిల్స్ దినోత్సవం.
1901 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు మరియు పార్లమెంటు సభ్యులు మొసలికంటి తిరుమలరావు జననం.
1920 : తెలుగు సినిమా సంగీత దర్శకుడు బాలాంత్రపు రజనీకాంత రావు జననం.
1932 : ప్రఖ్యాత ఆంగ్ల దేశపు క్రికెట్ ఆటగాడు పంగులూరి రామన్ సుబ్బారావు జననం.
1936 : సుప్రసిద్ధ తెలుగు సినీ గీత రచయిత వేటూరి సుందరరామ్మూర్తి జననం.
1939:: రామకృష్ణ మఠం ప్రారంభించబడింది.
1953: భారత సంగీత నాటక అకాడమీ స్థాపించబడింది.
1951 : వెస్టిండీస్ కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఆండీ రాబర్ట్స్ జననం.
1970 : భారతీయ షూటర్, రాజ్యవర్థన్ సింగ్ రాథోర్ జననం.

'రజని' గా పిలవబడే రజనీకాంతారావు 1920 జనవరి 29న నిడదవోలులో జన్మించారు. జంట కవులైన వేంకట పార్వతీశ కవులలో ఒకరైన "కవిరాజహంస" బాలాంత్రపు వెంకటరావుగారి కుమారులు. బాలాంత్రపు నళినీ కాంతారావు వీరి అగ్రజులు. వీరి తండ్రి ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాల సంస్థాపక, నిర్వాహకులు. తల్లి వెంకటరమణమ్మ కూడా గొప్ప సాహితీ సంస్కారం కల వ్యక్తి. ఇంటిలోని సాహితీ వాతా వరణానికి తోడుగా తండ్రి నడిపే గ్రంథమాలకు వస్తూ పోతూ వుండే టేకుమళ్ళ రాజగోపాల రావు, తెలికచర్ల వెంకటరత్నం, చిలుకూరి నారాయణ రావు, గంటి జోగి సోమయాజి వంటి పండితులతో కళకళలాడుతుండేది. పిఠాపురంలో పెరిగారు. బంధు వైన పులగుర్త లక్ష్మీనరసమాంబ దగ్గర భక్తిసంగీతం, మేనమామ దుగ్గిరాల పల్లంరాజు దగ్గర శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నారు. కాకినాడలో పి.ఆర్. కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతూ శాస్త్రీయసంగీతం నేర్చు కున్నారు. రజని 1937-1940 వరకు ఆంధ్ర విశ్వ కళాపరిషత్ (ఆంధ్రా యూనివర్సిటీ) లో ఎం.ఎ. తెలుగు చదివారు. పింగళి లక్ష్మీకాంతం గారు వీరి గురువులు. దేవులపల్లివారు ఆత్మీయ మిత్రులు. 1941లో ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ గా చేరారు. 1966లో అసిస్టెంట్ డైరక్టరుగా పదోన్నతిపై పశ్చిమ బెంగాల్ లోని కర్సియాంగ్ స్టేషను కెళ్ళారు. కర్సియాంగ్ నుండి ఢిల్లీలోని ట్రాన్స్మిషన్ సర్వీసులో చేరారు. 1970లో స్టేషను డైరక్టరై అహమ్మదాబాదు వెళ్ళారు. 1971 నుండి 76 వరకు విజయవాడ కేంద్రం డైరక్టరు. 76 నుండి 78 జనవరి వరకు బెంగుళూరు కేంద్ర డైరక్టరుగా పనిచేసి జనవరి 31న రిటైరయ్యారు.

తిరుమల చరితామృతం

హిందూ ధర్మ రక్షణే ధ్యేయం

ఆలయాలు ధర్మ ప్రచార కేంద్రాలుగా, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రాలుగా వుండేవి. అలాంటి సంప్రదాయాలు కనుమరుగవుతూ వచ్చాయి. దేవాదాయ శాఖ అధికారులకు ఆలయ ఆదాయాలు పెంచే బాధ్యతలు, యాత్రికుల సదుపాయాలు చూసే బాధ్యతలే కాని ధర్మప్రచార విషయంలో, సంస్కృతి పరిరక్షణ విషయంలో నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించబడటం లేదు. వారి పాత్ర ధర్మ ప్రచారం కంటే, దర్శనాలు, ప్రసాదాలకు పరిమితమైపో యింది. అటు ప్రభుత్వమూ పట్టించుకోక, ఆలయాలూ దృష్టి పెట్టక, మఠాధిపతుల ఆదరానికి నోచుకోని (హిందూ మతంలోని) చాలా వర్గాల వారికి కావాల్సిన స్ఫూర్తి. ఉత్తేజం, మనశ్శాంతికి ఈ హిందూ మతంలో అవకాశం లేదేమో! అన్న భావన మొదలైంది. దానికి తోడు హిందూ మతంలో వున్న కుల వ్యవస్థ, అంటరానితనంలాంటి ఆచారాలు కొన్ని కులాలవారు దూరం కావడానికి ఆస్కారమ య్యాయి. ముఖ్యంగా హిందూ మతంలో కట్టుదిట్టమైన పరిపాలన వ్యవస్థ లేదు. మత సంస్థలలో, మఠాధిపతులలో సంఘీభావం లేదు. ఒకరి నాయకత్వం మరొకరు ఒప్పుకొనే అవకాశం లేదు. విశ్వ హిందూ పరిషత్తులాంటి సంస్థలు కొంత సంఘటిత కార్యక్రమాలు చేసి హిందువులందరినీ కలుపుకోవాలనీ ప్రయత్నం చేసినా, ఆదిలో రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాలు జరిపినవారు క్రమంగా ఒక రాజకయాయ పార్టీకి మద్దతు దారులు కావడంతో ఇతర పార్టీల హిందువులు వీరికి దూరంగా ఉండటం జరిగింది. అలా హిందూ ధార్మిక వ్యవస్థ, ఐకమత్యం లేక, సరైన నాయకత్వం లేక, ఆదాయాలు లేక, వున్న ఆదాయాల ధర్మప్రచారానికి, ధర్మ రక్షణకు వాడే అవకావం లేక... ఇతర మతాల వారికి పెద్ద ఎత్తున మతాంతరీకరణలు చేసి హిందువులను వారి మతంలోకి మార్చుకోవడానికి పెద్ద అవకాశాన్నిచ్చాయి.

మన పరిస్థితి ఇలా ఉంటే, ఇతర మతాల విషయాలు ఎలా వున్నాయో చూద్దాం. ప్రపంచంలోనే ఒక నిర్దిష్టమైన పరిపాలన వ్యవస్థలు గల మతాలు అవి. క్రైస్తవం, మహమ్మదీయం పెద్ద ఎత్తున నిధులు వారి వారి దేశాలలో సేకరించి,



మతాంతరీకరణ కార్యకలాపాలకు వందల వేల కోట్లు మన దేశానికి పంపడం జరుగుతోంది. లక్షల మంది కార్యకర్తలను నియమించి, వేలకోట్లు ప్రచారానికి ఖర్చు పెట్టి, ఒక కట్టుదిట్టమైన పథకంతో గ్రామగ్రామాన కార్యకర్తలను నియమించి, వారికి ఆర్థిక ప్రోత్సాహాలు ఇతర వనరులను ఏర్పాటు చేసి పెద్దఎత్తున మత మార్పిడులు చేసే కార్యక్రమాలు ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతోంది.

మతాంతరీకరణలు ఎందుకు జరురగుతున్నాయి? అరికట్టవలసిన బాధ్యత ఎవరిది? కార్యాచరణ ప్రణాళిక బాధ్యత ఎవరిది? ఆలయందా? పీఠాధిపతులదా? దేవాదాయ శాఖదా? ఆలయాలు దేవాదాయ శాఖను పరిపాలిస్తున్న ప్రభుత్వానిదా? మన దేశంలో శతాబ్దాల కాలం నుంచి మన విద్యావిధానం, ఆలయ వ్యవస్థ, సంస్కృతీ మీద, మన సనాతన గ్రంథాల మీద, లేదా మత పరమైన వ్యవస్థతో ముడిపడి వున్నాయి. స్వాతంత్ర్యం రావడంతో సెక్యులరిజం పేరిట, బోధన వ్యవస్థలో, సాంస్కృతిక రంగంలో, సనాతన శాస్త్ర అధ్యయనం చేసే విధానాల్లో చాలా మార్పులు వచ్చి, అదివరకు ప్రజలకు న్యాయం, ధర్మం, నీతి నిజాయితీల పరిజ్ఞానం కలిగించే అంశాలన్నీ, మతపర విషయాలుగా భావించబడి దూరం చేయబడ్డాయి. ప్రాచీనకాలంగా సమాజంలో ధర్మం, న్యాయం నిలబెట్టిన రామాయణం, భారతం, భాగవతం లాంటివి, శత సాహిత్యం మత పరమైన గ్రంథాలుగా, ముద్రపడి విద్యావిధానంలో పాఠ్యాంశాలుగా తీసివేయబడ్డాయి. చిత్రమేమిటంటే, ఇండొనేషియా, మలేసియా, థాయిలాండ్ లాంటి దేశాలలో ఈ గ్రంథాలకు ఇచ్చిన ప్రాముఖ్యం మన దేశంలో లేకుండాపోయింది. దాని ఫలితమే ఈనాడు మనం మన సమాజంలో చూస్తున్న నైతిక ధార్మిక విలువల పతనానికి కారణం.

మఠాధిపతులు అందరూ కలిసి వచ్చే అవకాశం లేదు. ఆలయ ఆదాయాలు ధర్మప్రచారానికి అందడం లేదు. ఆలయ పరిపాలన రాజకీయ నాయకులు చేతుల్లోకి పోయింది, హిందూ ధర్మ రక్షణే ధ్యేయంగా పెట్టుకొన్న సంస్థలు కూడా మనుగడ సాధ్యం కాక రాజకీయ అనుబంధ సంస్థలుగా తయారు అయ్యాయి. మరి దీనికి పరిష్కారం... రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజంలోని అన్ని వర్గాలవారూ, అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత, శైవ, శాక్తేయ సంప్రదాయాలకు చెందిన వారందరికీ ఆమోదయోగ్యమైన సంస్థ ఈ హిందూ సమాజ ఉద్ధరణకు, మత మార్పిడిలును అరికట్టడానికి నాయకత్వం వహించాలి. అలా అందరికీ ఆమోదయోగ్యమైన, ఆర్థిక, నైతిక, ఇతిహాస స్రోమత గల సంస్థ ఈ దేశంలో తిరుమల తిరుపతి దేవస్థానాలు మాత్రమే.

(Dwaraka) Everyday NewsPapers App

'వాక్‌విత్ జగనన్న' విజయవంతం చేయాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాది జంక్షన్ నుండి విజయరామరాజుపేట వరకు సోమవారం ఉదయం వాక్‌విత్ జగనన్న పేరిట నిర్వహించే పాదయాత్రకు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు నాయకులు తరలిరావాలని మండల వైసీపీ సీనియర్ నాయకులు దేగల అచ్చింనాయుడు పిలుపునిచ్చారు.ప్రతిపక్షనాయుకుడు జగన్ పాదయాత్ర 1000 కి.మీ.చేరనుండడంతో పార్టీ ఆదేశాల ప్రకారం వాక్‌విత్ జగనన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సంస్థ పురోభివృద్ధికి మరింత కృషి చేస్తా

ఆర్‌ఈసీఎస్ ఛైర్మన్ మలసాల రమణారావు



చైర్మన్ రమణారావుకు శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే పీలా, జగదీష్, పార్టీ నాయకులు

కశింకోట, న్యూస్‌లీడర్: తనపై నమ్మకంతో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆర్‌ఈసీఎస్ చైర్మన్ పదవిని తనకు ఇచ్చిన టీడీపీ ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, వినియోగదారులకు రుణపడి ఉంటానని ఆర్‌ఈసీఎస్ చైర్మన్ మలసాల రమణారావు అన్నారు. ఆదివారం ఉదయం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రమాణాస్వీకారోత్సవ కార్యక్రమానికి ముందుగా కొక్కిరాపల్లి వద్ద గల నల్లమారమ్మ ఆలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వచ్చి సంస్థ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ పరిధిలో గల రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. సంస్థను ప్రగతి పథంలో నడిపించేందుకు అధికారులను సమన్వయం చేసుకొని కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మంత్రులు గంటా శ్రీనివాస రావు, అయ్యన్నపాత్రుడు, పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్‌బాబులు సహాయ సహకారంతో సంస్థను మరింత అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషి చేస్తానని రమణారావు అన్నారు. సంస్థకు చేరుకున్న చైర్మన్ రమణారావును ఎమ్మెల్యే పీలా, జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, రాష్ట్ర ఏపీఎంఎస్ఐడీసీ డైరెక్టర్ డాక్టర్ కేకేవీవి నారాయణరావు, అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలను అందించారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జడ్పీటీసీ మలసాల ధనమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళీ, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, నడిపల్లి గణేష్, పచ్చికూర రాము, అనకాపల్లి జడ్పీటీసీ పల్లెల గంగాభవాని, గుత్తా ప్రభాకర్‌చౌదరి, నిమ్మదల త్రినాథరావు,ఉగ్గిన రమణమూర్తి, అందే రమణ, మళ్ల సూర్యారావు, వియ్యపు సింహాచలంయాదవ్, సిరసపల్లి సన్యాసిరావు, అక్కిరెడ్డి రమణబాబు, ఆదారి నర్సింగరావు, ఎస్‌కె రెహ్మాన్, కరక రాజు,కరక బాబురావు, కలగా సోమేశ్వరరావు, అద్దంకి సతీష్,



ర్యాలీగా వస్తున్న చైర్మన్ రమణారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

అందె సన్యాసిరావు, సిద్దా గోవిందరావు, గొంతిన చిరంజీవిరావు, సిదిరెడ్డి వెంకటేశ్వరరావు, సోమిరెడ్డి గోవింద, గొంతిన శ్రీనివాసరావు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఆర్‌ఈసీఎస్ సంస్థకు 26వ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించేందుకు కార్యాలయానికి చేరుకున్న చైర్మన్ రమణారావును ఎండీ శ్రీనివాసరాజు, పీఈ ప్రసాద్, యూనియన్ నాయకులు మళ్ల పరదేశినాయుడు, జి.పెంటారావు, ఎస్.రమేష్, సిబ్బంది సాదరంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల గ్రామం పీహెచ్‌సీ ఆవరణలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మపాల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సుజాత అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుంచి ఐదేళ్ల లోపు పిల్లల వరకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి ఎం.సత్యనారాయణ,15వ వార్డు మెంబర్ సూరంపూడి రఘురామయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే పీలా

ఎలమంచిలిలో.. మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజాన్ని నిర్మాణం చేయవచ్చని విశాఖజిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి మళ్ల కొండబాబు అన్నారు. ఆదివారం స్థానిక భూలోకమాంబ గుడి వద్ద ఏర్పాటు చేసిన పోలియోచుక్కల శిబిరాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో గల ప్రతీ వార్డులో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని కోరారు. ఇదే విధంగా మున్సిపాలిటీలో రైల్వేస్టేషన్, బస్టాండ్, పలు ప్రభుత్వ పాఠశాలల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అనకాపల్లిటౌన్‌లో.. పోలియో నిర్మూలనే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ చిన్నారులకు పోలియో చుక్కలు విధిగా వేయించాలని స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో ఎమ్మెల్యే పీలా పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్‌పోలియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్బన్ ఫ్యామిలీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ అనకాపల్లిలో పోలియో చుక్కలను వేసేందుకు 63 బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈ బూత్‌ల్లో తొమ్మిదివేల 997 మంది చిన్నారులకు (అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు) పోలియో చుక్కలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైల్వేస్టేషన్‌లో మూడు, ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రెండు, చిరంజీవి బస్టాప్ వద్ద, పెదహైస్కూల్ తదితర చోట్ల పోలియో చుక్కలను వేసేందుకు బూత్‌లను ఏర్పాటు చేశామని వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోహన్‌రావు, పల్స్‌పోలియో పర్యవేక్షణాధికారి డాక్టర్ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరంలో.. పోలియో మహమ్మారిని తరిమికొట్టే బాధ్యత పిల్లల తల్లిదండ్రులు ఉందని స్థానిక ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ మేరకు ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీలో జరిగిన పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్‌కుమార్, వైద్యసిబ్బంది, చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాడుగులలో.. మండలంలోని పీహెచ్‌సీ పరిధిలో వైద్య సిబ్బంది 32 గ్రామాలలో 29బూత్‌లను ఏర్పాటు చేసి ఒక మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేసి 2,226మంది చిన్నారులకు పోలియో వ్యాధి రాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో చుక్కలను ఆదివారం వేశారు. మాడుగులలో దేవీ ఆలయంలో సర్పంచ్ దంగేటి సూర్యారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో కార్యక్రమంలో 781 మంది చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పి.చిట్టిమరియమ్మ, జి.కామేశ్వరి, కె.రమణమ్మ, జి.దేవి, జగదీశ్వరి, టి.కృష్ణవేణి పాల్గొన్నారు. కేజేపురం గ్రామంలో నాలుగు బూత్‌లలో 185 మంది చిన్నారులకు వైద్య సిబ్బంది కె.ఈశ్వరమ్మ, దేవి, కె.రామలక్ష్మి, ధనలక్ష్మి, టి.చంద్ర ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు. ముకుందపురం పంచాయతీ భవనంలో 89మంది చిన్నారులకు ఏఎన్ఎం ఆర్.శైలజ, వైద్య సిబ్బంది కె.సత్యవతి, పి.పార్వతీ కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ చేశారు. వీరవల్లి అగ్రహారం గ్రామంలో 79మంది చిన్నారులకు, వంటర్లపాలెంలో 84మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.



పోలియో చుక్కలు వేస్తున్న తుమ్మపాల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సుజాత

బుచ్చెయ్యపేటలో... ఐదేళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలని పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు అన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సీ కమిటీ చైర్మన్ మంచాల గోవింద, వార్డు సభ్యులు తలారి శంకర్, అక్కిరెడ్డి కనక పాల్గొన్నారు. బుచ్చెయ్యపేట, తురకలపూడి పిహెచ్‌సీల పరిధిలో కూడా పల్స్‌పోలియో విజయవంతంగా నిర్వహించారు. వైద్యాధికారులు విజయ శాంతి, నీరజ, పాల్గొన్నారు.

రావికమతంలో.. పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలన్నది ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి దంగేటి రామకృష్ణ తెలిపారు. ఆదివారం మండలంలో గల కొత్తకోటలో సర్పంచ్ కోట నీల వేణితో కలిసి పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఉగ్గిన నరసయ్యనాయుడు, టీడీపీ నాయకులు కోట గోవిందరావు, వైద్య సిబ్బంది, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

జెడ్పీ ఛైర్‌పర్సన్ భవానీ



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: మండలంలోని నునబర్తి గ్రామంలో ఆదివారం బాల్‌బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవానీ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడలలో కూడా రాణించాలన్నారు. స్పోర్ట్స్ కోటాలో కూడా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి లాలం భాస్కరరావు, ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

డీపీఎన్ స్కూల్‌లో సూర్య నమస్కారాలు



కశింకోట, న్యూస్‌లీడర్: మండల కేంద్రం కశింకోట డీపీఎన్ హైస్కూలులో ఆదివారం ఉదయం సూర్యనమస్కారాలు, సూర్యారాధన, సూర్యసోత్రములు కార్యక్రమం నిర్వహించారు. సూర్యదేవుని గురించి విద్యార్థులకు వివరించి ఆసనాలు వేయించారు. ఆసనాల విశిష్ట గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.గోపీనాథ్, ఎ.నాగేశ్వరరావు, ఆసనాలు వేసి విద్యార్థులతో ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎ.శ్రీధర్‌రెడ్డి, జె.భవానీ, సుధా, డి.సునిత పాల్గొన్నారు.

102వ మాసపు గీతమాలిక

అనకాపల్లి, న్యూస్‌లీడర్: రాగమాలిక సాంస్కృతిక సేవా సంస్థ నెలవారీ కార్యక్రమాలలో భాగంగా 102 మాసపు గీతమాలిక కార్యక్రమం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ గౌరవ అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు (తాతాజీ), అధ్యక్షులు చౌదరి అప్పారావు, సబ్‌మూర్తి, నగర ప్రముఖులు చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం సినీ సంగీత విభావరిలో కేవీ సత్యనారాయణ, జి.సత్యనారాయణ, చింతపల్లి సత్యనారాయణ, డి.ఆనందరావు, అన్నారావు, జగన్నాథరావు, రామరెడ్డి, చింతపల్లి సత్యనారాయణ, డి.ఆనందరావు, అన్నారావు, జగన్నాథరావు, రామరెడ్డి, జీఎస్.భరద్వాజ్, పార్థు, పీవీ రమణ, పిల్లా జగదీశ్వరరావు, మీనా కుమారి, ఈశ్వరి ప్రసాద్, ఇందిరా సాహిణి, గుణశ్రీ, అంజలి, కందర్ప రాధ మధుర గీతాలను ఆలపించగా కీబోర్డులపై సోమేష్, ప్యాడ్స్‌పై శ్రీనివాస్, తబలాపై శివ వాద్య సహకారం అందించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కేవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

29న వైసీపీ నాయకుల పాదయాత్ర

రోలుగుంట, న్యూస్‌లీడర్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహనరెడ్డి ప్రజాసంకల్పయాత్రకు మద్దతు ఈ నెల 29న పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు రోలుగుంట మండల పార్టీ అధ్యక్షులు మద్దు అప్పలనాయుడు తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పాదయాత్ర మండల కేంద్రంలోని కోఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ నుండి ప్రారంభించి బోగాపురం వరకు నాయకులు మూడు కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరో రెండు రోజుల్లో అధినేత జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్ర 1000 కిలో మీటర్లు పూర్తి అవుతుందన్నారు. కావున మండలంలో సంబరాలు నిర్వహిస్తామన్నారు. కావున 28న జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం: దళితులు ఆందోళన



దళితులు నినాదాలు చేస్తున్న దృశ్యం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల గ్రామం ఇందిరానగర్ కాలనీలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సమాచారం తెలుసుకున్న దళితులు ఆదివారం ఆందోళన చేపట్టారు. దళితసంఘ నాయకులు కొత్తపల్లి జయరాజ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల క్రితం మాజీ సర్పంచ్ కొత్తపల్లి అప్పారావు , సింహాచలం ఆధ్వర్యంలో స్థల సేకరణ చేసి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ స్థలంలోనే అప్పటి నాయకుల ద్వారా ఏర్పాటు చేసుకున్న ఈ విగ్రహాన్ని ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సంఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుంట్ల చినరాజు, ప్రదీప్, ప్రవీణ్, దళితసంఘ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు తక్షణమే ప్రారంభించాలి

కూలీలకు 15 రోజులులోగా వేతనాలు చెల్లించాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ

అనకాపల్లి, న్యూస్‌లీడర్: 2017-18 సంవత్సరంలో మిగిలిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను తక్షణమే జిల్లాలో గల అన్ని మండలాల్లో ప్రారంభించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ చట్టప్రకారం పనిచేసిన కూలీలకు 15 రోజులులోగా పేమెంట్లు ఇవ్వాలని అలా ఇవ్వని యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ అవి అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు పనులు కల్పించకుండా కాంట్రాక్టర్లుకు పనులు కట్టబెడుతుంటే వారు కూలీలకు పని చెప్పకుండా యంత్రాలతో పనిచేయించి కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం చేస్తూ కూలీల కడుపుకొడుతున్నారని ఆరోపించారు. పాత పద్ధతి అయిన పోస్టాఫీసు ద్వారానే కూలీలకు వేతనాలు చెల్లించాలని, ఉపాధి నిధులు, ఇతర ప్రభుత్వ అవసరాలకు మళ్లించే ప్రయత్నాలను ఆపాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.



మల్కాపురం జీవీఎంసీ 49 వార్డు రజక వీధి అంగన్వాడీలో ఆదివారం 49 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జిసోమేష్ 5 సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేచి ప్రారంబిదారు. ఈ కార్యక్రమం 49 వార్డు టీడీపి మహిళా అధ్యక్షురాలు ఎస్.శ్రీలక్ష్మి , త్రివేణి పాల్గున్నారు.

-న్యూస్‌లీడర్, మల్కాపురం

కొణతాల మద్దతుగా దీక్షలు

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్‌కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలం చెందిందని సీపీఎం కార్యదర్శి ఎ.బాలకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు కనిశెట్టి సురేష్‌బాబు, పలకా రవిలు ఆరోపించారు. ఆదివారం స్థానిక నెహ్రూచౌక్ జంక్షన్‌లో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ప్రత్యేక సాధన కోసం చేపట్టిన రైలు దీక్షకు మద్దతుగా రెండోరోజు రిలేనిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. విశాఖ రైల్వేజోన్ విశాఖ ప్రజల చిరకాలవాంఛ అని అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైల్వేజోన్ ఇస్తామని ప్రజలను మోసగిస్తూ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో



శిబిరంలో కూర్చున్న అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు

వర్తకసంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు), అస్క్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కొణతాల బాలసుబ్రహ్మణ్యం, నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ పిల్లా కొండయ్యనాయుడు, రేబాక సర్పంచ్ మంత్రి సత్యనారాయణ, వెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సకల గోవిందరావు, మాజీ కౌన్సిలర్ బొడ్డేడ శేషు, న్యాయవాది పిల్లా హరశ్రీనివాసరావు, పడతల సూరిబాబు, అల్లు శేషు, వజ్రపు మణి, అట్టా వాసు, దొడ్డి శివప్రసాద్, పొన్నగంటి కాంతం, భర్నికాన రాజు, ఈగల రాజు, కొణతాల రాంబాబు పాల్గొన్నారు.



భీష్మాఏకాదశి పర్వదిన ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఆర్‌ఈసిఎస్ మాజీ ఫోర్‌మెన్ దాగంటి జోగారావు, స్వయంవరపు సన్యాసి, మరిడిమాంబ భక్తుడు సన్యాసిరావు, ఉక్కు ఉద్యోగి దాసరి రమణ, శ్రమశక్తి అవార్డు గ్రహీత దాసరి సత్యవేణి కుమార్తె దానినాల సంధ్యశ్రీ కొండయ్యవలస గ్రామంలో ఉన్న 20 మంది మహిళలు సమన్వయం చేశారు. వినాయక, దసరా, ఉగాది ఉత్సవాలలో గ్రామ దేవత మహోత్సవాలలో కోలాట కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలు పొందారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కంచిపాటి గురుమూర్తి, ఎడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, ఆలయ కమిటీ ప్రతినిధులు బిఆర్‌సిహెచ్ అప్పారావు, బందిరెడ్డి అప్పారావు, సాయిన సన్యాసిరావు, పలకారావులు, ఎల్లయ, యూత్ ప్రతినిధులు చందూరి రమేస్, సుబ్రహ్మణ్యం, శివ, రాము, లక్ష్మణ్, శ్రీధర్, లైన్‌మెన్ శ్రీను, మణికంఠ, కిశోర్, సింహాచలం పాల్గొన్నారు.

-న్యూస్‌లీడర్, విశాఖపట్నం

భక్తి శ్రద్ధలతో ఆదినారాయణ నోములు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: మాఘమాసంలో రథసప్తమి తరువాత వచ్చే మొదటి ఆదివారం సూర్యనారాయణమూర్తికి ముత్తయిదువులు నోములు సమర్పించుకొని అందరికి మొక్క పెసలు, చెరకు గెడలు పంచడం ఆనవాయితీ. ఆదివారం ఆదినారాయణమూర్తి నోములు సందర్భంగా మొక్కుబడులు ఉన్న ఇంటి వద్ద సూర్య భగవనుడికి ఆవుల పిడకలపై నైవేద్యం వండి చిత్రపటానికి పూజలు చేసి నైవేద్యం మొక్క పెసలు, చిలగడ దుంపలు, చలిమిడి వడపప్పు, చెరకు గడలు సమర్పించి పూజ అనంతరం ముత్తయిదువులకు తాంబులాలు ఇస్తూ గుమ్మడి, కొబ్బరి బొండాలు ఇస్తూ, చెరకు గడలు ఇచ్చి ప్రసాదంగా మొలక వచ్చిన పెసలు, చలిమిడి, వడపప్పు ప్రసాదంగా వితరణం



నోముల్లో పాల్గొన్న మహిళలు


చేశారు. ఇదే విధంగా గ్రామాలలో మొక్కుబడులు ఉన్న ప్రతీ ఇంటి వద్ద ఈ ఆదినారాయణ నోములను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఎలమంచిలి పట్టణంలో గొల్లపల్లిపై వెలసిన సూర్యనారాయణమూర్తి గుడిలో భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

వేడుకగా మల్లికార్జున స్వామి కళ్యాణం



బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాది పెదబజారువీధిలోని శ్రీ భ్రమరాంభిక మల్లికార్జునస్వామి వారి కళ్యాణోత్సవం శనివారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి ఏటా భీష్మ ఏకాదశికి ఇక్కడ కళ్యాణం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఈ ఏడాది కూడా స్వామి వారి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ఆరు గంటల నుండి అమ్మవారికి తిరువీది ఉత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి సారె సమర్పించారు. ఈ వేడుకను కనులారా తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఈటి వాసుదేవరావు, ఉత్సవకమిటీ సభ్యులు సయ్యపురెడ్డి సత్యనారాయణ, సూర్యనారాయణ, గ్రామపెద్దలు మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, పిఏసీఎస్ అధ్యక్షుడు దొండా సన్యాశిరావు, సీడీసీ మాజీ చైర్మన్ దొండా రాంబాబు పాల్గొన్నారు.

కారు లారీ ఢీ : ముగ్గురికి గాయాలు



సబ్బవరం, న్యూస్‌లీడర్: పాత పెందుర్తికి చెందిన బుద్దా రమేష్ (45), బుద్దా గోవిందమ్మ (35), బుద్దా యామిని (16) వీరు శనివారం అనకాపల్లిలో జరిగిన గైరమ్మ సంబరంనకు బంధువుల ఇంటికి వెళ్లి ఆదివారం ఉదయం తిరిగి కారులో వస్తుండగా సబ్బవరం మండల పరిషత్ కార్యాలయం సమీపంలో శ్రీకాకుళం నుంచి బియ్యం లోడుతో వస్తున్న లారీ కారును ఢీకొంది. ఈ సంఘటనలో ముగ్గురికి స్వల్పగాయాలతో బయట పడ్డారు. ఇందులో బుద్దా గోవిందమ్మ తలపై, నడుముపై గాయాలు తగలడంతో స్థానికులు 108 వాహనంలో కేజీహెచ్‌కు తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే సబ్బవరం పోలీసులు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎస్ఐ ఎన్. ప్రభాకర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.



ఆదివారం ఉదయం అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో హెచ్‌డీసీ చైర్మన్ కొరాయి జగదీసు 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భారత దేశాన్ని పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దడానికి గతేడాది ప్రకటించారని అదే స్ఫూర్తితో ప్రజలు సహకరించాలని కోరారు. ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్య సిబ్బంది దొడ్డి అమ్మాజి, స్థానిక టీడీపీ నాయకులు కడవల వెంకటరమన, సింగిడి సింహాచలం, కసిపల్లి శ్రీనివాసరావు, దొప్ప చిన వేంకటరమణ, మంగరాజు, బోరు అప్పలనాయుడు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌లీడర్, విశాఖపట్నం

ఘనంగా గౌరీపరమేశ్వరుల ఉత్సవం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర ప్రఖ్యాత గవరపాలెం శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవ రాజం శనివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఎంతో గొప్పగాజరిగిన ఈ పండుగ సాంప్రదాయ, ప్రాచీన కళలకు కూడా పెద్ద పీట వేసింది. ఆధునిక యుగంలో ఎన్నో అధునాతన సాంస్కృతిక కార్యక్రమాలు అందుబాటులో ఉన్నా కూడా ఉత్సవ కమిటీ వాటితో పాటుగా సాంప్రదాయ, ప్రాచీన కళలకు కూడా ప్రాధాన్యత కల్పించింది. గౌరీపరమేశ్వరుల రథానికి ముందు గరగల డ్యాన్స్, కాళీ నృత్యం, తప్పిటగుళ్లు, చిడతలు,వాయిద్యాలు, తీన్‌మార్ డప్పులు, పులివేషాలు, పొడుగు మనిషి,సాము గరిడీలు వంటి ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ఉత్సవం మొత్తం మీదట 50స్టేజి ప్రోగ్రాంలను ఏర్పాటుచేశారు. ప్రతి స్టేజి వద్ద పోలీసులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కార్యక్రమ నిర్వాహకులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజగరకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే ఉత్సవానికివిచ్చేసే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ ఉచిత ప్రసాదం,



మాట్లాడుతున్న దృశ్యం

మంచినీరు సదుపాయాన్ని కల్పించారు. శనివారం సాయంత్రం మొదలు ఆదివారం తెల్లవారుజాము వరకు ఉత్సవ కళ ఎక్కడా తగ్గలేదు. ముఖ్యంగా ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన బాణ సంచా, విద్యుద్దీపాలంకరణ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే రెయిన్ డ్యాన్స్,రేలారే రేలా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణను సంపాదించుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కమిటీ ప్రతినిధులు కొణతాల వెంకట వరప్రసాద్,కొణతాల శ్రీనివాసరావు,కొణతాల మురళికృష్ణ, కొణతాల బాబూరావు పెంటకోట వెంకట సత్యనారాయణ, పీవీ రమణ,దాడి కృష్ణ,మద్దాల శంకరరావు, సూరిశెట్టి నర్సింగరావు,కొణతాల ప్రసాద్, కొణతాల చంద్ర, బుద్ద భూలోకనాయుడు, కాండ్రేగుల వాసు, కొణతాల నాయుడు,కాండ్రేగుల విస్సు, దాడి కృష్ణ,పీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.ఉత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేసిన ప్రజలకు, సహకరించిన పోలీసులకు నిర్వాహక కమిటీ కృతజ్ఞత తెలిపింది.

(Dwaraka) Everyday NewsPapers App

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్

పేద విద్యార్థులకు ఫిట్జీ చేయూత

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ స్వచ్ఛంద సేవ కార్యక్రమాలలో భాగంగా "ఫార్చునేట్ 40" పేరిట నిరుపేద విద్యార్థులు శిక్షణ అందించి ఐఐటి జెఈఈ ఇతర పోటీ పరీక్షలలో టాప్ ర్యాంకులు సాధించి తమ కలలు సాకారం చేసుకు నేందుకు ఆర్థిక సహాయం అందించనున్న ఫిట్జీ ఆసంస్థ డైరెక్టర్ ఆర్ ఎల్ త్రిక అన్నారు. పూర్తి వివరాలకు www.fiitjee.com లేదా www .fiitjee.com/f 40.html అనే వెబ్ సైట్‌లో చూడవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 8367047930నెంబర్‌కు సంప్రదిం చాల్సిందిగా తెలిపారు

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు సన్మానం



కలెక్టర్ సన్మానిస్తున్న జేసీ సృజన, తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకుల సందర్భం గా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టిస్ అవార్డు 2017 అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భ:గా ఆయనను జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన, రెవెన్యూ అధికారి చంద్రశేఖర్, కలెక్టర్ కార్యాల యం సిబ్బంది దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టిస్ అవార్డు 2017 అవార్డుతో పాటు కలెక్టర్‌కు రూ.25వేల చెక్కును కూడా అందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలనాధికారి ప్రకాష్ రావు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన



కంపోస్ట్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రుషికొండ ఐటీ పార్కులోని సింబియోసిస్‌లో ఐటీ ఉద్యోగులకు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ హేమంత్, మధురవాడ జోనల్ కమిషనర్ తులసిల అధ్వర్యంలో ఎస్‌ఆర్‌ఎం వీసీ జీఎస్ఎస్‌రాజు, డాక్టర్ కూటికుప్పల సూర్యారావు పాల్గొని ఉద్యోగులకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. సింబియోసిస్ సీఈఓనరేష్‌కుమార్, ఏర్పాటు చేయించిన కొత్త కంపోస్ట్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 200మంది ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న డీఎస్పీ రఘువీరారెడ్డి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్ అధ్వర్యం లో త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలను డీఎస్పీ కె.రఘువీరారెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన 22జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ టీఎస్సార్ ప్రసాద్, కార్యదర్శి డీఎస్ వర్మ, ప్రిన్సిపాల్ ఎం. పద్మజ, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మణస్వామి, పీఈటీ మాస్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీరాజమాతంగీ నవరాత్రి మహోత్సవం



గాజువాక, న్యూస్‌లీడర్ : గాజువాక నియోజక వర్గ పరిధిలో గల 50వ వార్డు ఇండోర్ స్టేడియంలో స్వామిజీ శ్యామలానంద నాథ్ అధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాజమాతంగీ అష్టమ నవరాత్రి కార్యక్రమం ఘనంగా ముగిసింది. తొమ్మిది రోజులుగా జరిగే ఈకార్యక్రమంలో అమ్మవారి శాంతి కళ్యాణంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి రమణ మాట్లాడుతు ప్రజల్లో భక్తిభావం పెంచడానికి, లోకకళ్యాణార్థం ఇలాంటి హోమాలు, పూజలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ ఓడీఎఫ్ కౌన్సిలర్‌గా సింహాద్రి



సింహాద్రిని సత్కరిస్తున్న జిల్లా కలెక్టర్

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ : కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని శత శాతం పాలకొండ నగరపంచాయతీ పరిధిలో గల 17వ వార్డులో అమలు చేసిన వార్డు కౌన్సిలర్ గుమ్మిడి సింహాద్రిని జిల్లా కలెక్టర్ ధనుంజయరెడ్డి ఘనంగా సత్కరించారు. వార్డు పరిధిలో 498 ఇళ్లు వుండగా అందులో 288 ఇళ్లను గుర్తించి వారందిరి చేత వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించి ఓడీఎఫ్ వార్డుగా గుర్తింపు తెచ్చిన సింహాద్రి జిల్లాలో ఎందిరికో ఆదర్శనీయుడని కలెక్టర్ కొనియాడారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా పల్స్ పోలియో

మల్కాపురం,న్యూస్‌లీడర్ : జీవీఎంసీ 48వ వార్డులో అది వారం ఈ వైద్య హాస్పిటల్ సిబ్బంది వ్యవహారంపై స్థాని కులు ఆగ్రహం వ్యక్తం చేసారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పోలియో చుక్కలు వేయించు కుని వారి ఆధార్ నెంబర్ తీసుకుని రావాలని నిబంధన పెట్టారు. ఆధార్ నెంబర్



సిబ్బంది హాస్పిటల్ కంప్యూట ర్‌లో నమోదు చేసి ఆ తరువాతే పిల్లలకు చుక్కలు వేస్తామని సిబ్బంది చెప్పడంతో స్థానికులు పిల్లలతో గంటల తరబడి హాస్పిటల్ వద్ద పడిగాపులు పడాల్సి వచ్చింది ఆధార్ నెంబర్ తెచ్చుకోవాలని ముందుగా తెలియజేయకుండా ఇప్పటికిప్పుడు చెబితే ఎలా స్థానికులు నిరసన వ్యక్తం చేసారు

రైల్వే సిబ్బంది రహదారి భద్రతా అవగాహన ప్రచారం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సామాజిక బాధ్యతలో భాగంగా ఈస్టుకోస్టు రైల్వే వాల్తేర్ డివిజన్ అధికారులు సిబ్బంది రైల్వే స్టేషన్ రహదారిపై భద్రతపై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సునీల్‌కుమార్, అశోక్‌రావు, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ విజయకుమార్ అధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంలో 300మంది వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ట్రాఫిక్ పోలీసుల సహకారంతో సివిల్ డిఫెన్స్, సౌట్ అండ్ రోవర్స్, టికెట్ తనిఖీ సిబ్బంది, కమర్షియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో మంత్రి సుజయ కృష్ణ రంగారావు, జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎమ్మెల్యే తదితరులు పాల్గొని పలువురు చిన్నారులకు పోలియో చుక్కులు వేసారు. - న్యూస్‌లీడర్, విజయనగరం

యువతకు ఆరోగ్య పరీక్షలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ నెహ్రూ యువకేంద్రం అధ్వ ర్యంలో మైక్యూర్ ఆస్పత్రి సహకారంతో ఆదివారం నగ రంలో బీచ్ రోడ్డులో గల స్థానిక యూత్ హాస్టల్లో పంజాబ్, వివిధ జిల్లాల యువతకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.బాల మురళీకృష్ణ, మెట్ట రవితేజ, నాగేశ్వరరావు, జిల్లా యువ సమన్వయ అధికారి జి చందన, గాయత్రి వెల్ఫేర్ కల్చం ల్ అసోసియేషన్ కార్యదర్శి, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత ఆర్. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా కన్వీనర్‌గా గోపాల్‌రెడ్డి



నియామక పత్రం అందుకుంటున్న గోపాల్‌రెడ్డి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్‌గా కె గోపాల్‌రెడ్డి నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీని సామాజిక మాధ్యమాల ద్వారా బలోపేతం చేసేందుకు ఏర్పాటు చేసిన సోషల్ మీడియా నగర కన్వీనర్‌గా నగర కాంగ్రెస్ కార్యదర్శి, మీడియా ఇన్‌చార్జి గోపాల్ రెడ్డిని రాష్ట్ర ఐటీ సెల్ చైర్మన్ డాక్టర్ బి సతీష్ నియమించారు. నియామకపత్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షులు రఘువీరా రెడ్డి, శాసన సభ మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్, సోషల్ మీడియా జాతీయ సమన్వయకర్త ఆసిఫా బేగం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సోషల్ మీడియా శిక్షణా తరగతులలో గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాలను, గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి, సేవలు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసి తద్వారా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని చెప్పారు.

యజ్ఞాలతోనే సర్వమానవాళికి మనుగడ

సమరసత సేవా ఫౌండేషన్ కన్వీనర్ కరుణ్‌కుమార్

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : యజ్ఞాలుతోనే మానవాళి మనుగడ ముడిపడి వుందని వాటి నిర్వాహనతోనే మానసిక శాంతి సాధ్యమవుతుందని సమరసత సేవా ఫౌండేషన్ టెక్కలి డివిజనల్ కన్వీనర్ సనపల కరుణ్‌కుమార్ అన్నారు. మండలంలో గల చీపుర్లపాడు పంచాయతీ, ఊడికలపాడు గ్రామంలో శ్రీరామ మందిర ఆలయ ప్రాంగణంలో ఆయన భక్తులకు ఉద్దేశించి అనుగ్రహ భాషనం చేశారు. యజ్ఞాలలో దేవ యజ్ఞం, పితృ యజ్ఞం, భూత యజ్ఞం, మనుష్య యజ్ఞం, బ్రహ్మ యజ్ఞం అనే ఐదు రకాలు ఉన్నాయన్నారు. భీష్మాఏకాదశి సందర్భంగా గాయత్రి మహాయజ్ఞం నిర్వహించారు.. ఈ యజ్ఞాలు వల్ల ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రోణంకి రామన్నాయుడు, మెండ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. కాగా బిష్మాఏకదశి సందర్భంగా మండలంలో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గాయత్రీ యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

మన సాంప్రదాయాలను కాపాడుకోవాలి

ఐటీడీఏ పిఓ ఎల్. శివశంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ శివశంకర్

సీతంపేట, న్యూస్‌లీడర్ : మన సాంప్రదాయాలను, మన ఆచార వ్యవహారాలను కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఐటీడీఏ పిఓ ఎల్. శివశంకర్ అన్నారు. నేషనల్ హెరిటేజ్ కల్చర్ డే సందర్భంగా ఇంటాక్ సంస్థ, ఆర్ట్స్ సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో పురాతన, చారిత్రక ప్రదేశాలు ఉన్నాయని వాటిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మన దేశ చరిత్ర తెలుసుకోవలసిన అభిలాష విద్యార్థుల్లో ఉండాలని అన్నారు. ఏదైనా మ్యూజియం సందర్శనకు వెళ్లినపుడు మ్యూజియంలో ఉండే పురాతన వస్తువుల చరిత్రను తెలుసుకోవాలన్నారు. పర్యాటక ప్రదేశాలు చూసేటప్పుడు వాటి చరిత్ర తెలుసుకోవాలన్నారు. మన దేశ పురాతన సాంప్రదాయాలను అందరికీ చాటి చెప్పేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు పక్కల ఉండే వృక్ష, జంతు జాతులను పరిరక్షించు కోవాలన్నారు. అదే విదంగా శ్రీకాకుళం జిల్లాలో శాలిహుండం, అరసవల్లి, శ్రీకూర్మం, శ్రీ ముఖలింగం వంటి ఎన్నో పురాతన కట్టడాలు ఉన్నాయని, వాటిని విద్యార్థులు సందర్శించి వాటి చరిత్రను తెలునుకోవాలన్నారు. ఈ సందర్భంగా రామాయణం, మహాభారతంలోని ఎన్నో పురాతన విషయాల గూర్చి విద్యార్థులకు పి.ఓ. వివరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ అధ్వర్యంలో గిరిజన పాఠశాల విద్యార్థులకు పురాతన కట్టడాలను చూసేలా విహార యాత్రలను ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా నెల నెలా వెన్నెలలో భాగంగా పాఠశాలల్లో హెరిటేజ్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, విద్యార్థుల్లో ప్రోత్సాహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ ఎన్‌జిఓ సంస్థ అధినేత సన్యాసిరావు, ఇంటాక్ సంస్థ కన్వీనర్ రాధా ప్రసాద్, మోహన్‌రావు, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, డిడి సీతారామయ్య, డిప్యూటీ డి.ఈ.ఓ. గున్న రామ్మోహనరావు, డిపిఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వాక్ విత్ జగనన్న విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కాంతారావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యువనేత వై.యస్.జగన్‌మోహన్ రెడ్డిగారు ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ 1000కి॥మీ॥లు పూర్తయిన సందర్భంగా వైఎస్‌ఆర్ విద్యార్థి విభాగం అధ్వర్యంలో ఆంధ్రాయూనివర్సిటీ వైఎస్‌ఆర్ విగ్ర హం నుండి పెద్ద ఎత్తున పాదయాత్ర చేస్తున్నట్టు ఏ.యూ.లోని జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర జరిగిన సమావేశంలో నిర్ణయించారు. జనవరి 29న ఏయూలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి భారీ ఎత్తున పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతా రావు తెలిపారు. 29వ తేదీన జరిగే 'వాక్ విత్ జగనన్న' కార్యక్రమంలో జిల్లాలోని విద్యార్థు లంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాద వ్, బి.భుజంగరావు, జీవన్, రంజీత్, గౌరీశంకర్, రామ్మూర్తి రెడ్డి, రాజారం, ప్రసాద్, వెంకట్, క్రాంతి, సాయిక్రిష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ కోర్టు మంజూరుకు వినతి



టెక్కలి న్యూస్‌లీడర్: టెక్కలి నియోజకవర్గం: నిమ్మాడ క్యాంపు కార్యాలయం లో టెక్కలి బార్ అసోసియేషన్ వారు టెక్కలిలో సబ్ కోర్టు మంజూరు చేయా లని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడుకి మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అంద జేసిన సంఘ నాయకులు.కోరారు,కార్యక్రమంలో పలువురు బాగడి శేషగిరి రావు, అజయ్ కుమార్ ఎంపీటీసీ.మామిడి రాము,తదితరులు పాల్గొన్నారు.

యువజన సేవా సంఘం లోగో అవిష్కరణ



లోగోను అవిష్కరించిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ టెక్కలికి చెందిన అభయం యువజన సేవా సంఘంకు సంబందించిన లోగోను రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడ గ్రామంలో తన క్యాంపు కార్యాలయంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువజన సేవా సంఘాలు సమాజ అభ్యున్నతకు దొహదపడాలని, ప్రభుత్వం యువజన సంఘాల సర్వీసును ప్రోత్సహించేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీ కింజరాపు రామ్మోహనా యుడు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి



టెక్కలి న్యూస్‌లీడర్: టెక్కలి నియోజకవర్గము కోటబోమ్మాళి మండలం నిమ్మాడ లో 5 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో ఉన్న కుటుంబాలు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయిం చాలి అని పిలుపు నిచ్చారు. పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దటామే మన ఉద్దేశం అని ఆరోగ్య మే మహాభాగ్యమనీ అన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దాడుల్లో పట్టుబడిన గంజాయి కాల్చివేత



మధురవాడ న్యూస్ లీడర్ : ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన 1465 కిలోల గంజాయిని దగ్ధం చేశారు. అన కాపల్లి, పాకరావుపేట, చింతపల్లి, నర్సీపట్నం, పెందుర్తి, విశాఖ -4 సర్కిళ్ళలో ఎక్సైజ్, పోలీస్, అటవీ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఈ గంజాయి పట్టుబడింది. గిరిజన ప్రాంతాల నుంచి గుట్టుచప్పుడు కాకుండా వివిధ వాహనాల్లో గంజాయిని ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా ఎక్సైజ్ శాఖ కమిషనర్ లక్ష్మీనరసింహం సారధ్యంలోని బృందం కనిపెట్టి, మాటువేసి పట్టుకొని సరుకును స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో ఒక లారీని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పలువురు ఉన్నతాధికారుల సమక్షంలో దగ్ధంచేశారు. జీవీఎంసీ 5 జోన్ డంపింగ్ యార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో డెప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ, ఏసీపీలు బాబ్జీరావు, సాబయ్య, దేవీప్రసాద్, సుధీర్, శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) Everyday NewsPapers App

సంచలన వార్తాపత్రిక
లీడర్
సాహిత్యం

సమస్యలేని ఉద్యోగం లేదు
సమస్యలేని వ్యాపారం లేదు
సమస్యలేని వ్యవసాయం లేదు
సమస్యలేని సంసారం లేదు
సమస్యలేని మనిషి లేదు
సమస్యలు ఉన్నచో సహజం
దాన్ని జయించడమే ధీరత్వం



నీ ప్రతి పనిలోనూ
ఆచారణాత్మకత కనబరుచు,
ఆచరణ కొరవడిన
సిద్ధాంతాల వల్ల
దేశం పూర్తిగా
నాశనం అయినది.
-స్వామీ వివేకానంద

విశాఖపట్నం సోమవారం 29-1-2018

(Dwaraka) Everyday NewsPapers App

పద్మావత్ - పద్మశ్రీ భన్సాలీకి బహిరంగ లేఖ




పద్మశ్రీ సంజయ్ లీలా భన్సాలి గారూ - నాలుగు నేషనల్ ఫిల్మ్ అవార్డ్లూ, పది ఫిల్మ్ ఫేర్ అవార్డ్లూ, తొమ్మిది ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడెమీ పురస్కారాలూ పొందిన దర్శక నిర్మాతలు మీరు. కొన్ని ఆంగ్ల సినిమాల రీ -మేక్ లు తీసినా, మీ లార్జర్ దేన్ లైఫ్ సినిమా ట్రీట్మెంట్ తో, భారీ కలలు కనే భారతీయ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విభిన్న ఆలోచనల సినిమాలుగా , ఒక ఉదాహరణకు మీ 'బ్లాక్' సినిమా, "ద మిరాకిల్ మాన్" అనే దానికి రీ మేక్. ఇలా చాలా ఉన్నాయి. దేవదాసు సినిమా మీరు తీస్తే, అసలు కథలో ఎప్పుడూ కలుసుకొని శరత్ చంద్రుడి పాత్రలు పార్వతి, చంద్రముఖి కలిసి డాన్స్ చేశారు. అది మీ కల్పనా సంపద. అలాగే బాజీరావ్ వారసులు ఎంత గోల పెట్టినా, మీ సినిమా ఊహలో, బాజీ రావ్ భార్యలు హిందూ కాశీబాయి, ముస్లిం వనిత, యోధురాలు మస్తానీ ఇద్దరూ కలిసి డాన్స్ చేశారు. ఇలా జరిగే అవకాశం లేదు అని బాజీరావ్ కి ప్రస్తుత ఎనిమిదో తరం వారసులు ఉదయ్ సింహ్ పేష్వా, పత్రికల్లో వివరించారు. మస్తానీ కుటుంబీకులు సైతం ఎవరూ తమను ఈ సినిమా విషయమై సంప్రదించలేదు అని చెప్పారు పత్రికలకు. అదీ చరిత్ర పట్ల మీకు గల శ్రద్ధ. ఊహకు అందని వినోద కోణం (ఎంటర్టైన్మెంట్ యాంగిల్) సినిమాలో ఉంటే మీకు చాలు.

బాజీరావ్ తల్లి రాధాబాయి దక్షత గల వనిత. ఆమె వితంతువుగా ఆ రోజుల్లో మహారాష్ట్రుల కట్టు ప్రకారం ధరించేది ఎర్రని చీర, తల బోడిగా పైకి కనిపించకుండా వారి ఆహార్యం ఉండడం అప్పటి రివాజు. మీరు చూపినట్టు తెల్ల చీర తో వాళ్ళు ఉండరు. రాజు /పాలకుడి భార్యలు ఒళ్ళంతా కన్పించేలా దుస్తుల్లో డాన్సులు చేయడం, మీ వంటి మసాలా మేధావులకే సబబుగా తోస్తుంది. "లవణి" శృంగార ప్రకోపకమైన మహారాష్ట్ర ప్రఖ్యాత జానపదం. "పింగా" గీతం శ్రావణ మంగళ వారాలప్పుడు పాడే పేరంటాల పాట. ఈ రెండూ కలిపి సడిపారు గీతాలను, పాత సిని మాల గీతాలు (1951 వి. శాంతారాం సినిమా "అమర్ భూపాలి" నుంచి "లట్ పట్ లట్ పట్ తురుఘా చలానా", లవణి పాట, అలాగే మరో శాంతారాం సినిమా "చందనాచి చోలి అంగ్ అంగ్ జలీ" నుంచి "నాచ్ గా ఘుమా" పాట) కలిపి వాడిన రీ మిక్స్ వంటకాలు మీరే చేయగలరు. సినిమా తీసే, సృజనాత్మక స్వేచ్ఛ పేరిట, చరిత్ర, స్థానిక సంప్రదాయాలు, వాటి పాటింపు ఇటువంటివి పెద్దగా పట్టించుకోక పోవడం, మీతోనే మొదలు కాలేదు. కానీ మీరూ ఈ సినిమా తీసే వారి హక్కులు, వాస్తవం కన్నా ఎక్కువ విలువైనవి అని నమ్ముతారు. అందుకే భారీ దృశ్యాలు , ఒకింత భిన్న సంస్కృతుల మేళనం, ఒక ప్రేమ ముకోణం ఇవే మీ సినిమాలు. దేవదాసు సినిమాకు మీరు వాడిన భారీ సెట్టింగ్స్, ఆ కథ ప్రాంతానికి, కాలానికి సరిపోయేవి కావు. దేశం అంతా ప్రతిభ ఉన్నా, భారతీయ ప్రేక్షకులు ఆకాశానికి ఎత్తుతారు. మీ సినిమాల పైన దాడులు ఎంత అసమంజసమో, మీరు సినిమాల్లో పట్టించుకొని విషయాలు కూడా అంతే సీరియస్ అయినవి అని ఆలోచించే వారు, మంచి ప్రేక్షకులు సూచనలు చెప్పినా, వారి అభిప్రాయాలతో మీకు పెద్దగా పని లేదు.

ఇక పద్మావతి సినిమా విషయం. జయసీ సూఫీ పెర్షియన్ భాషలో రాసిన దీర్ఘ అవధ్ మాండలిక హిందీ కావ్యం మీరు, మీ కార్యదర్శులు ఎంతవరకు చదివారో తెలీదు. మీ కథ ముందర సినిమాలో ఎలాగూ "ఇది అందుబాటులో ఉన్న చరిత్రతో కొంత ఊహ కలిపి తీసినది" అని ముందుగానే మీ డిస్ క్లైమర్ ఇస్తారు. ఇల్లాంటి విషయాల్లో మీరు బాగా నేర్పరులు. బాజీరావ్ సినిమా విషయంలో కూడా మీరు చేసింది అదే. ఈ పద్మావతి విషయంలో మీరు పన్నెండో శతాబ్దపు ప్రేక్షకులకోసం ఈ సినిమా తీయడం లేదు. ఇప్పటి హిందువులు, ముస్లిములూ అప్పటి పరిణామాలకు ఏ రకంగానూ బాధ్యులు, కారకులు కారు. అయితే, చరిత్ర ఇరుకు దారిలో, ఈ తొమ్మిది శతాబ్దాల కాల ప్రవాహంలో ఎవరి ఇబ్బందులు వారికి ఉన్నాయి. వాటిని మీరు పక్కన పెట్టలేరు. ఖిలీజ్ ఒక మతావేశి , యుద్ధోన్మాది , అధికార పిపాసి, ఐశ్వర్య లౌల్యుడు, అన్నది చరిత్ర చెప్తుండగా, మీరేం చెప్పదలిచారు? ఇదే చెప్తే, మీ సినిమా,నిజమైన యుద్ధాల ఢిల్లీ సుల్తాన్ ఢీభత్సం కింద పెనుగులాడిన హిందురాజుల విషయం చూపాలి. అలా అయినా, నేటి ప్రజానీకంలో అది ఒక మతం పై ఆక్రోశం,ఆవేశం కల్గించ కుండా ఉండదు. లేదూ, అలాఉద్దీన్ ఒక సమర్థవంతమైన పాలకుడు, ప్రేమ ఎవరి పైన అయినా కలుగవచ్చు అని చూపితే, చరిత్ర,లో ఎక్కడా అలాఉద్దీన్ ఢిల్లీ కి అటువంటి పార్శ్వం ఉన్నట్టుగా, తన సమ కాలికులు, సన్నిహితులైన ఖుస్రో వంటి చరిత్రకారులే రాయలేదు. అలా మీరు చూపించే సాహసం చేస్తే ఆశ్చర్యమే. ఇక మీ సినిమా అనే ఈ ఉద్వేగాల కాలక్షేపం వల్ల, వర్తమానంలో ప్రజలు రెండుగా చీలి, ఇంకే సమస్యలూ లేనట్టు, సినిమా గురించి చర్చలే ప్రస్తుత ప్రాముఖ్య విషయాలుగా, చానెళ్లూ, సామాజిక మాధ్యమాలూ , వీటిలో చాలక ఇంకా స్మార్ట్ ఫోన్, వాట్స్ అప్పుల ద్వారా తమ అభిప్రాయాలు ఏర్పరచుకునే వారో, పదుల కోట్ల మంది ఉన్నారు. వారంతా కనెక్ట్ కావడానికి ఈ వివాదం చాలు. డబ్బులు గారంటీ. వారు ఈ సినిమా చూస్తే చాలు. అది మీ ఆలోచన మా రావుగోపాల రావు అన్నట్టు. ఆయన ఇంకో మాట కూడా అన్నాడు. అది నేను రాయడంలేదు.

ఇక రాణి విషయం-పదిహేనో శతాబ్దంలో , చిత్తోడ్ యుద్ధ జరిగాక 250 ఏళ్ల నాటి కవి మహమ్మద్ జయసీ సూఫీ, పెర్షియన్ భాషలో రాసిన అవధ్ మాండలిక హిందీ కవిత్వంలో తప్ప, ఈమె ఉన్నది అనే చరిత్ర, ఎక్కడా నమోదు కాలేదు. దాడికొచ్చిన ఢిల్లీ పాలకుడి వెంట చిత్తోడ్ వచ్చిన అమీర్ ఖుస్రో వంటి చరిత్ర కారులు అప్పటికప్పుడే రాసిన యుద్ధ చరిత్రలో, చిత్తోడ్ గురించి ఉన్నా, పద్మిని వృత్తాంతం లేదు. చిత్తోడ్ లో జరిగిన పర మతస్థుల హింస ఉన్నది. ఉపఖండం నాలుగు దిక్కులా ఉన్న హిందూ రాజుల స్వయంపోషక , చిన్న రాజ్యాల లూటీ, సంపదలను ఢిల్లీ తరలించుకు వెళ్ళడం ఈ ఢిల్లీ పాలక దండుల నిత్య కృత్యం. ఆఫ్ఘన్ తెగలకు చెందిన ఈ సైనిక నాయకులు, ఢిల్లీ ప్రాంతంలో మోసం, కుట్ర వంటి ఉపాయాలతో రాజ్యపాలకులయ్యారు. 1296 ఫిబ్రవరి లో దేవగిరి



Padmavati

యాదవ రాజుల రాజ్యం పై దాడి చేసి అపార సంపదలు తన కైవసం చేసుకున్న ఈ అల్లుడు, సుల్తాను అయిన తన మామ జలాలుద్దీన్ కు అంతకు ముందు యుద్ధాల్లో దోచుకున్నది ఇచ్చినట్టు ఏమీ ఇవ్వలేదు.

ఆ నిధులతో సైనిక సన్నాహాలు చేశాడు.తనను పెంచిన వాడూ, తనకు పిల్లనిచ్చిన మామ, ఢిల్లీ పాలకుడు అయిన జలాలుద్దీన్ ను ఏవో కుంటి సాకులతో లేఖలు పంపి, ఆయన క్షమించాను అని లేఖ రాసి పంపినా, ఇంకా , పరస్పర బంధువుల ద్వారా కబుర్లు పంపి, తాను క్షమాపణ చెప్తాను ఒక్క అవకాశం ఇవ్వమని కోరి, తాను గవర్నర్ గా ఉన్న కరా (ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ లో కౌశాంబి జిల్లాలో ఉన్నది)కు రమ్మని, తీరా వచ్చాక, 20 జులై 1296న, సుల్తాన్ ను, తన మామగారిని గంగ ఒడ్డున మోసపూరితంగా చంపాడు ఈ అలాఉద్దీన్ ఖిలీజ్. అలా దక్కింది ఢిల్లీ తఖ్త్ (సింహాసనం). అటుపై 1296 నుంచి 1316లో మరణం దాకా ఎన్నో యుద్ధాలు చేశాడు.ఆఫ్ఘన్ పీఠభూముల్లో నివసించే మంగోల్ లపై దాడులు, వారి ప్రతి దాడులూ ఢిల్లీ దాకా సాగాయి ఇవి. చిన్న చిన్న హిందూ రాజ్యాలను తూర్పు , పడమట, దక్షిణ భారతంలో కూల్చివేయడం, సంపదల లూటీ, దేవాలయాల ధ్వంసం, పెద్ద యెత్తున వేల సంఖ్యలో హిందువుల ఊచకోత, ఇవన్నీ తన ఇరవై ఏళ్ల పాలనలో చేసిన ఈ ఖలీజ్ కు, రత్నాంభోర్ పై దండయాత్ర చేసిన కాలానికి అంటే 1300-1301 కాలానికి ముప్పైనాలుగేళ్ల వయసు అని చెప్తారు. ఆ లెక్కన ఇతను యాభై ఏళ్లకే మరణించాడు (1266-1316). మాల్వా రాజుల పాలిత ప్రాంతం. దేవగిరి యాదవ రాజ్యం, గుజరాత్ లోని వాఘేలా రాజ్యం, రంతంభోర్ రాజ్యం, కాకతీయుల ఓరుగల్లు, చిత్తోడ్ రాజ్యం, గుజరాత్ లోని యజ్వపాల రాజ్యం, శివానా రాజ్యం, దక్షిణాది రాజ్యాలైన హొయసల, పాండ్య రాజ్యాల పై దాడి, నిధుల రాశుల వసూలు, దేవాలయాల పై దాడి, చేస్తూనే తన రాజరికం సాగించిన రక్త దాహం గల వాడు ఈ పాలకుడు. ఇదే విషయాన్ని అప్పటి ఖలీజ్ సమకాలీన చరిత్రకారుడు వసాఫ్ , వీరి 1299 గుజరాత్ దాడులు ఇస్లాం మతవ్యాప్తి పేరిట సాగాయని, వీరు పర మతస్థులను చంపుతూ, వారి ప్రార్థన మందిరాలను ధ్వంసం చేస్తూ తమ యుద్ధాలు చేశారని, ఈ దాడుల్లో ధ్వంసం అయిన ఆలయాల్లో భిల్సా (1292), దేవగిరి (1295), విజాపూర్ (1298-1310), సోమనాథ (1299), జైన్ (1301), చిదంబరం, మదురై (1311) అలయాలు ఉన్నాయని రాశాడు. ఖుస్రో కూడా ఇటువంటి ఇస్లాం ఔన్నత్య వర్ణనలు చేశాడు.

చిత్తోడ్ పై ముట్టడి విషయంలో రాణి ఎవరు అన్న విషయమే, ఈయనతో బాటే ఉన్న చరిత్రకారుడు అమీర్ ఖుస్రో రాయలేదు సరికదా, విజితుడైన చిత్తోడ్ రాజు తన సమక్షంలో భయంతో ఉండగా, అతన్ని ఏమీ అనకుండా, రాజ్యంలో కన్పించిన హిందువులను అందర్నీ వధించమని ఆదేశాలు ఇచ్చాడు అని రాశాడు ఖుస్రో. అతని లెక్కల్లోనే ఆ రోజున ముప్పై వేల మంది హిందువులను చంపారు అనేది "ఖజైనుల్ ఫుతుః" అని అలాఉద్దీన్ ఖలీజ్ సైనిక దాడుల పై రాసిన యుద్ధ దినచర్య లో రాశాడు. ప్రతాప రుద్రుడి కథ, కాకతీయ రాజ్యంపై దాడులు చేసిన ఒకనాటి హిందువు, ముస్లింగా మారిన మాలిక్ కాఫర్ వీరి దగ్గర మంచి పేరు కోసం హిందువులపై చేసిన అకృత్యాలు , జన మారణ కాండలు ఈ యుద్ధ చర్యల్లో కన్పిస్తాయి. తానే ఒక ప్రవక్త గా ఇస్లాం తీరుకు భిన్నంగా ఒక మతం స్థాపన చేయడానికి కూడా ఇతను ఆలోచనలు చేశాడని నివేదికలున్నాయి. పాపులర్ గా ఈ విషయాలను ఏవి ఎంచుకున్నా, ఏవి వదిలిపెటీనా, బాక్స్ ఆఫీసు వద్ద నాలుగు డబ్బులు చేసుకోవడం కాదు సినిమా అంటే, దానికొక సాంస్కృతిక దర్శనం ఉండాలి అటువంటప్పుడు మీలాంటి పద్మశ్రీలు తీయవలసిన ఇతివృత్తం ఔరంగజేబ్ సోదరుడు , మత సహన శీలి, ఉపనిషత్తుల అనువాదకుడూ, తాత్వికుడూ, తమ్ముడి రాజ్య కాంక్షకు బలయిన మొఘల్ రాజవంశీకుడు అయిన దారా షుకో కథ. మీ ప్రస్తుత సినిమా వల్ల వినోదం పేరిట సమాజాన్ని ఎంతైనా ఉద్రేక పరచవచ్చు, టి ఆర్ పీ సాధించవచ్చు. విజ్ఞానం పేరిట వినోదాన్ని ఇవ్వగల సామాజిక బాధ్యత గల దర్శకుల పని మీరు చేయలేరు. మీకు చేతనైనది ఇంతే.

ఎక్కడా అలాఉద్దీన్ ఖలీజ్ కు, రాణి కి మధ్య ఎటువంటి దృశ్యాలు లేవు అని చెప్పి, మీరు వివరణలు ఇవ్వడం, ప్రముఖ నటులు వంత పాడ్డం గమనిస్తున్నాము. ఈ సినిమా విడుదల అవడం సరికాదు అనే వారిని చూస్తున్నాము. అలాగే ఎట్టి పరిస్థితుల్లో ఏ సినిమా ఆడనివ్వము అనే సామూహిక ఆవేశాలను కూడా చూస్తున్నాము. ఇక మీరైతే, భారత దేశ ప్రజలకు అల్లాఉద్దీన్ అనే మధ్య యుగాల పాలకుడిని సజ్జనుడిగా, చూపలేరు. ఆ మనిషిలో ఉన్న క్రూరత్వం, కపటం . వంచన, మాయ, నర హంతక నడవడిక, చరిత్ర నమోదు చేసినవి, ఇవి చూపితే , ఇవాల్టి సమాజంలో ప్రజలు మరింత చీలి పోవడానికి , అలర్లకు, ప్రాణ నష్టానికి మీ సినిమా కారణం అవుతుంది. సినిమా చివరిలో అరగంట సేపు రాణి, ఆమె సహచారిణులు మూడు వందల మంది సతీ అగ్నిప్రవేశ దృశ్యం, నేటి సమాజానికి ఏ విధంగా ఆదర్శం అవుతుంది? ఇటువంటి దృశ్యాలను ఉన్నతీకరించడంలో, మీరు, అలనాటి సంఘ సంస్కర్త, రాజా రామ మోహన్ రాయి ప్రగతి చింతన కన్నా వెనక్కు వెళ్ళి, అవమానాలకు పాలయ్యే స్త్రీలకు సతీ ఆత్మహంతి మార్గం తప్ప వేరే దిక్కు లేదు అనే ఆలోచనను బలపరుస్తున్నట్టే కదా. ఆ మేరకు మీ సినిమాను వ్యతిరేకిస్తున్న హిందూ ఛాందస కుటుంబ కట్టడి సమాజాలన్నీ నిజానికి ఎంతో ఆనందించాలి. ఇంత గందర గోళాన్ని కళాసృజన పేరిట మీరు వర్తమాన సమాజంలో రాజేయ్యడం, నిజానికి పద్మావత్ ను మించిన క్రైసిస్.

ఇప్పుడు ఇటువంటి విస్ఫోటక స్వభావం గల ఇతివృత్తం పై, చిన్న రంజకంతో పెను పేలుడు జరిగే వాతావరణం ఉన్న నేటి సంఘంలో, ఇంత వివాదాస్పద వ్యక్తుల పై సినిమా అవసరమా అన్న ఆలోచన మీకు కలుగనందుకు ప్రజలు చింతించాలి. ఏ రకంగా చూసినా మీ సినిమాలో చిత్రిత అల్లాఉద్దీన్, నేటి సమాజానికి పనికిరాని వ్యక్తి. పాత్రలు డాన్సు లాడుకోవడానికి, కత్తి యుద్ధాలు చేసుకోవడానికి , మీ ఊహల స్వైర విహారానికి ఇది కేవల వినోదం కాదు. శతాబ్దాలకిందట, లక్షలాది మంది ప్రజలను వారి మత విశ్వాసాల కోసం కత్తికి ఎర చేసిన ఒక నిర్దిష్ట మత వ్యాప్త కాంక్షా నిరంకుశుడి కథ ఇది. చురచుర అంటుకునే ఆవేశాల జానకి తాడు తో ప్రజా సమూహాలను బదా బదలు చేయగల మందుపాతర. భన్సాలి గారూ, మీరు దీన్ని ఒక సినిమాగా తీయడమే తెలివి లేని పని కాగా, దీని అవసరం ఎంత ఉన్నదీ అన్న చర్చ పత్రికల్లో, సామాజిక మధ్యమాల్లో చేయవలసింది పోయి, ఈ సినిమాలో ఆమెకు, అతనికి దృశ్యాలు ఉన్నాయా, లేవా, అని వాదించుకోవడమే తమ పని అనుకుంటున్న విద్యావంత సమాజాన్ని, ఈ మీ ఈ ప్రయత్నం గురించి లోతుగా ఆలోచించమని కోరుతున్నాను.

-రామతీర్థ
98492 00385

ప్రతి సోమవారం
రైటర్స్ అకాడమీ
వారం వారం విపుల సాహిత్య విహారం



మీర్జా అసదుల్లా ఖాన్ గాలిబ్ జననం 26 డిసెంబర్ 1797. ఈ 2017-18 వారి 220వ జయంతి వత్సరం. ఉర్దూలో గాలిబ్ గీతాలు మొగల్ దర్బారులో, ఉత్తరభారత దేశంలో సుప్రసిద్ధ:. వీరి షేర్ (రెండు పాదాల కవిత) ప్రముఖ కవి దాశరధి ఉర్దూ నుంచి అనువాదం చేశారు. గాలిబ్ స్మృతిలో, దాశరథి 1961లో అనువదించిన కొన్ని షేర్లు.

ఏను స్వయముగా కవితన్ వరింపలేదు,
తానె వరియించె కైతల రాణి నన్ను.
ప్రతిది సులభంగా సాధ్యపడదు లెమ్ము,
నరుడు నరుడౌట యెంతో దుష్కరమ్ము సుమ్ము.
వేరులో నుండి కొమ్మలు వెలసినట్లు
అన్ని శబ్దాలు నిశ్శబ్దమందె పుట్టె.
స్వీయలోపమ్ము లెరుగుట పెద్ద విద్దె;
లోప మెరిగినవాడె పూర్ణుడగు నరుడు.
వత్రమున నగ్ని శిఖ భద్రపరుచవచ్చు,
హృదయమున దు:ఖబాధ భరించలేము.
ఈ జగత్తు స్వభావమ్ము నేమియందు!
మంచి చేసిన వానిని ముంచు నౌర!
నరములం దందరికి రక్త మురుకుగాని
కంత జారని దెట్లు రక్తమగునోయి?
అవల వెడలక నిలిచిన అశ్రుకణము
పెను తుఫానుగా వెడలి వచ్చినది నేడు.
అన్ని రోగములకు నౌషధం బుండియు
ప్రణయరోగమునకు కనము మందు.



పుండవల్లి సుజాత మూర్తి
7416605529

ఇదేనా మిగిలేది? ఇల్లాళ్లకు

తలకు సంరక్షణకై నూరును వేపాకులు
నోటికి రుచికై వండును పలు కూరాకులు
ఆరోగ్య రక్షణకై సంపాదించును ములగాకులు
అనుకూల దాంపత్యానికీ చిలకలుగా అందించును తమలపాకులు
భర్త క్షేమానికై అరచేతిన సింగారించును గోరింటాకులు
మెట్టినింట బంధువులకై షడ్రసోప భోజనాలకై వాడును అరిటాకులు
శుభకార్యాలకై గృహమంతా కట్టును మావిడాకులు
నడుం బిగించి ముందుగుండు కూరదానికి వాడును తాటాకులు
అయినప్పటికీ లోకులు పలుగాకులు
పొడుస్తారు వారంతే మరి కాకులు
అని తెలిసీ
ఇన్ని ఆకులతో పని చేసిన అలికి ఇస్తారు కానుకగా విడాకులు
వారించ వచ్చిన వారు అవుతారు కూరాకులో కరివేపాకులు

విఘ్ణ ధనువు- శిష్లా కవితకు 80 ఏళ్ళు



ఎనభయ్యేళ్ళ నాటి కవిత్వ పుస్తకం విష్ణుధనువు. రాసిన కవి శిష్లా ఉమా మహేశ్వరం. జనవరి 26, 1938నా, ముందు మాట రాసినది తల్లావఝుల శివశంకర శాస్త్రి. ఆధునిక కవిత్వంలో తనదో పంథా అంటూ, పాత మాటల తోనే కొత్త భావనలు చేసిన వాడు శిష్లా, నవ్వుల్లో అతి నవ్వుణ్ని అంటాడు కానీ, ప్రయోగవాది గానే మిగిలిపోయి, ప్రజా ప్రయోజన కాలపు సాహిత్య ధర్మాన్ని తన దారి చేసుకోలేక పోయాడు. అబ్బూరి రామకృష్ణారావుగారు తన జ్ఞాపకాల్లో శిష్లా గురించి చెప్పినవి గమనార్హం.

"ఉమామహేశ్వరరావు విచిత్రమైన వ్యక్తి. మనిషి శుభ్రత పాటించేవాడు. మాట్లాడినంతసేపూ బాగానే వున్నట్లుండి - హఠాత్తుగా మారిపోయేవాడు. అక్కడే అందరికీ అతనంటే బాధాకరంగా వుండటం. అంతేకాక వ్యక్తిగత జీవితంలో కొన్ని అవాంఛనీయమైన లక్షణాలు అందరికీ అర్థం అయ్యేరకంగా ప్రవర్తించేవాడు.

'వెర్స్ లిబ్రె' అనే ప్రక్రియ తెలుగులో అతనితోనే ఆరంభం. అందులో పరిపూర్ణ ప్రావీణ్యం సంపాయించకుండా ప్రయోగాలు చెయ్యటం ప్రారంభించాడు. ఆంగ్ల సాహిత్యంలో అతనికి దొరికినంత ప్రవేశం తెలుగులో దొరక్కపోవటం వల్ల అతనికి తగిన పేరు రాలేదు. భాషమీద అతనికున్న అధికారం అత్యల్పం. దానికితోడు సంక్లిష్టమయిన భావ శబలత. అయితే ఒక నవీన మార్గాన్ని తెలుగు సాహిత్యంలో నిర్దేశిస్తున్న అహంభావాన్ని తన సంభాషణల్లో ప్రస్ఫుటం చేసేవాడు. అతను నవీన మార్గదర్శిగానే వుండిపోయాడు. ఆ మార్గాన పయనించలేకపోయాడు. అలాంటి మార్గాన పయనించి కొంతవరకు కృతకృత్యుడయినవాడు శ్రీరంగం శ్రీనివాసరావని మనందరికీ తెలుసు.

శిష్లా ఉమామహేశ్వరరావుని వినూత్న మార్గదర్శిగా ప్రచారం చేసేందుకు శివశంకరశాస్త్రి ప్రభృతులు చాలా దోహదం చేయటం జరిగింది. విశ్వనాథ సత్యనారాయణగారిచేత కూడా యోగ్యతాపత్రం ఇప్పించే ప్రయత్నమూ జరిగింది. వారి ఆశయాల కనుగుణంగా ఉమామహేశ్వరరావు కవిత్వంలో పురోగమించలేకపోయాడు. దానికితోడు అనతికాలంలోనే కవిత్వానికి స్వస్తి పలికాడు.

అంతమాత్రాన ఉమామహేశ్వరరావుకి తెలుగు సాహిత్యంలో సముచిత స్థానం లేకపోలేదు. అతను రాసిన ఒకటి, రెండు గీతాలు కలకాలం చెప్పుకో దగ్గవి. అందులో 'జ్ఞాపకాలు' అన్న గీతం 'వెర్స్ లిబ్రె'లో తలమానికంలాంటిది. అది చదువుతున్నప్పుడల్లా 'ఎజ్రాపౌండ్' గుర్తుకు రాకమానదు. అతడు ఎనిమిదో శతాబ్దంలోని చైనా కవి రిహాకు రాసిన పాటల్ని ఆంగ్లంలో తర్జుమా చేశాడు. అందులో ముఖ్యంగా నదీ వ్యాపారి భార్య 'ఉత్తరం' అనే గేయం, ఉమామహేశ్వరరావు 'జ్ఞాపకాలు' చదువుతుంటే గుర్తుకు రాకమానదు. ఉమామహేశ్వరరావు నాతోనూ, రామదాసుతోనూ కలిసివున్న రోజుల్లో ఈ గేయాన్ని తరచు పాడుతుండేవాడు. గుండె కదిలి కరిగిపోయేది. అమాంతం ఒళ్ళు కంపించేది. ఇప్పటికీ ఆ పాటా, అతని గానమాధుర్యమూ నాకు స్ఫురణకు వస్తుంటాయి".




ప్రయోగ వైచిత్రి ఎటువంటిది అంటే, రావణుడు, సీతకు ప్రేమ నివేదన చేస్తే -అది శిష్లా రాసిన చిరుకవిత వలె ఉంటుంది.

నాకు నేనే రావణుడ నేమో యనునటుల
అణచిన నణగక చంచలమై దశముఖముల
చూద్కులు నిగిడించు నాచిత్తముపై నీ చిరు
వీక్షణ కటాక్షముల కటారి పోటులు
శిరముల భ్రమంచగాని మరల స్మరల
ప్రాణములు వచ్చు, అటుగాదు నీ హృదయ
వైకుంఠమున నున్న మూలబలముతో
నొకేసారిగ వేయుము నా గర్భకుహరాంతర
కుండలినీ నాడిపై, నీయందు గలియుదు
వివశప్రాణినై నెచ్చెలీ సీతా!

ప్రేమ గురించి చెప్పినా అదొక తీరు. అందుకే వెన్నెల గురించి శిష్లా చెప్పిన పద్యం కృష్ణశాస్త్రి దీర్ఘ రమణీయంగా చెప్పిన " అది సరద్రాత్రి, సీతచంద్రాతపాంత రమణీయ రజత తల్పంనందు చల్లగా నిద్రపోవు ప్రేవళ్ళవాడ" అని సాగే అన్వేషణము పద్యం లాగే - వెన్నెల మన పెద్యేళ్ళ కవుల రచనల్లో చల్లగా రగిలింది. గగనమంతా నిండి వెలి బూది వోలె బహులా పంచమి జ్యోత్స్నా భయపెట్టు నన్ను " అన్నాడు శ్రీ శ్రీ,విశాఖపట్నం కడలి తీరాన కవిత్వ సిద్ధి క్షణాల్లో, అదే వెన్నెలను కవి తన భావనలోకి దిగుమతి చేసుకుంటూ, తాను వెన్నెల దారాల విశ్వ వస్త్రంలోకి ఎగుమతి అయిపోతే, ఇలాంటి కవిత రాస్తాడు శిష్లా లా.

ఇటు వెన్నెల అటు వెన్నెల నడి శిరసుకు శ్రీ వెన్నెల
ఇటు వెన్నెల అటు వెన్నెల చిరునవ్వుల కల వెన్నెల
ఇటు వెన్నెల అటు వెన్నెల విరులల్లిన జడ వెన్నెల



ఇటు వెన్నెల అటు వెన్నెల చెంగల్వల జిగి వెన్నెల
ఇటు వెన్నెల అటు వెన్నెల ఈశ్వరునికి తల వెన్నెల
ఇటు వెన్నెల అటు వెన్నెల ఆకాశము మొల వెన్నెల
ఇటు వెన్నెల అటు వెన్నెల మనసుల్లో మరు వెన్నెల
ఇటు వెన్నెల అటు వెన్నెల ఎటు చూచిన కను వెన్నెల
ఇటు వెన్నెల అటు వెన్నెల
పిచ్చెత్తే వళ్ళంతా వెర్రెత్తే దిక్కులకై పరువెత్తే నా మనసున
వెన్నెల్లో ప్రేయసి లేక అమావాస్య! అమావాస్య!
అమావాస్య! మహాలయ అమావాస్య!
వెన్నెలలు వల్లెవాటు వేసి వల్లెవాటు వేసి
యాదవ వల్లెవాటు వేసి అష్టభార్యల కళలు ఏకకళయై
సీత వెంటీతయై నిశీథ సౌందర్య మూర్తి యయ్యె
వెన్నెలల వల్లెవాటు వేయ వల్లెవాటు వేయ
యాదవ వల్లెవాటు వేయ మాధవుడనై - మత్స్యావతారినైతి!
నా మన సవినాశియై ఆ.... అవినాశియయ్యె.... అవినాశి!
నడిజాము వేళలో, నడి గడియ విడిదిలో,
అడుగులను వెన్నాడిఅలనటే లేకుండ వచ్చెదను!
సొక్కుతూ సోలుతూ పిల్చెదను!
ఒడుదుడుకు లేకుండ వడగండ్లవానలో,
వేడినిట్టూర్పుతో, వెనువెంట పరుగెత్తి వచ్చెదను!
నీనీడ చాయ కలసి చొచ్చెదను!

-సమర్పణ - మొజాయిక్ డెస్క్

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
సోమవారం 29-1-2018

(Dwaraka) Everyday NewsPapers App

రాశికి మంచిరోజులొచ్చేనా..

బబ్లీ బ్యూటి రాశి ఖన్నా కెరీర్లో పెద్ద హిట్లు లేకపోయినా... సినిమా అవకాశాలు మాత్రం వరుసగా వచ్చాయి. చిన్న హీరోలు - పెద్ద హీరోలు తేడా లేకుండా సినిమాలు చేసేసింది అమ్మడు. కానీ స్టార్ హీరోయిన్ మాత్రం కాలేకపోయింది. ఇప్పుడు ఆమె కెరియర్ను రెండే సినిమాలు నిర్ణయించ బోతున్నాయి. ప్రస్తుతం రాశి రవితేజతో టచ్ చేసి చూడు వరుణ్ తేజ్తో తొలిప్రేమ సినిమాల్లో నటిస్తోంది. ఆ రెండు సినిమాల్లో రెండు డిఫరెంట్ రోల్స్ చేస్తోంది. వారం రోజుల తేడాతో ఈ రెండు సినిమాలు విడుదలవ్వబోతున్నాయ్. టచ్ చేసి చూడు ట్రైలర్ను బట్టి చూస్తే రాశి అందాలు ఆరబోసినట్టు అర్థమవుతోంది. టూ పీస్ డ్రెస్సుతో - లిప్ లాక్ లో రెచ్చిపోయింది. అదే తొలిప్రేమ విషయానికి వస్తే మాత్రం... ఆమె చాలా పద్ధతిగా ఎలాంటి ఎక్స్ పోజింగ్ లేకుండా నటించినట్టు టాక్. తొలిప్రేమ సినిమాలో ఆమె బాగా నటించినట్టు ఇప్పటికే సినీ ఇండస్ట్రీలో టాక్.



ఆర్కే బీచ్ వద్ద ఆదివారం ఉదయం ప్రభుత్వం నిర్వహించిన సూర్యనమస్కారం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు, స్కూల్ విద్యార్థులు, క్రీడాకారులు
- లీడర్ ఫోటోగ్రాఫర్





మానవాళి సర్వతోముఖాభివృద్ధికి కృషి

● శత చండీయాగంతో 'స్వాతి' ప్రయత్నం ● పూర్ణాహుతి ఫలం పంచిన కృష్ణారెడ్డి




విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సమాజానికి, మానవాళికి ఆర్థిక పురోభివృద్ధికి దోహదప డాలని శత చండీ యాగాన్ని నిర్వహించినట్లుగా స్వాతి ప్రమోటర్స్ ఛైర్మెన్ స్వాతి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బాలయ్య శాస్త్రి లే అవుట్ లో గత వారం రోజులుగా నిర్వహించిన శత చండీయాగం పూర్తి అయింది. పూర్ణాహుతి ఫలాన్ని విచ్చేసిన అందరికి వేదపండితుల ద్వారా స్వాతి కృష్ణారెడ్డి అంకితం ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో అత్యధికులు ఆర్థిక అసమానతలతో ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేసారు. సమాజహితం కోరి స్వాతి ప్రమోటర్స్ సంస్థ నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా శత చండీయాగాన్ని కూడా నిర్వహించినట్లుగా చెప్పారు. రామకృష్ణ పండితుని పర్యవేక్షణలో సుమారు 14 మంది రుత్వీకులు ఈ శత చండీయాగాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాతి ప్రమోటర్స్ ఎమ్.డి రమేష్ రెడ్డి, ఇ.డి సురేష్ రెడ్డి తదితరులు పాల్గున్నారు.



ఏవీఎన్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం జరిగింది. గతంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా వున్న కందం శ్రీనువాస్‌రావు స్థానంలో ప్రస్తుతం సర్వేశ్వరావు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో కళాశాల కరస్పాడెంట్ అనిఫ్ భానుజీరావు, ప్రిన్సిపల్ అన్నపూర్ణ, వీజేఎఫ్ కార్యదర్శి చోడిశెట్టి దుర్గారావు, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.
- డాబాగార్డెన్స్, విశాఖపట్నం

ఉత్తమ వక్తగా గంకల అప్పారావు



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : ఉత్తరాంధ్ర జిల్లాల టీడీపీ పార్టీ డివిజన్ స్థాయి నాయకుల సమావేశంలో ఉత్తమ వక్తగా 37 వ వార్డు టీడీపీ అధ్యక్షుడు గంకల అప్పారావు పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలకు నాయకత్వ శిక్షణ శిబిరాలు విజయనరగంలో నిర్వహించారు. ఈ మేరకు తన ప్రసంగం ద్వారా అందరిని ఆకట్టుకున్న గంకల అప్పారావుకు ఈ అవార్డు లభించింది. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో వుంటూ టీడీపీ పార్టీ చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు పేదలకు అందేలా కృషి చేయడమే ప్రధాన ధ్యేయమన్నారు. ఇందులో భాగంగానే నిత్యం ప్రజలతో మాట్లాడటం వారితో మమైకం అవ్వడం ద్వారా తనకు మాట్లాడే తత్వం మరింతగా వృద్ధి చెందిందన్నారు. తనకు అవార్డు అందజేసిన ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సందేశాత్మక చిత్రం వీధి బాలలం



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: వీధి బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి కోసం స్పందిం చిన వారి యొక్క విధానం పట్ల అనేక ప్రాంతాలు తిరిగి ఈ సందేశ్మతక చిత్రం వీధిబాలలం చిత్రాన్ని హాసిని క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కించనున్నామని దర్శకుడు, సంగీతం తారక్ తెలియజేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బాహుబలి, టెంపర్‌కి ప్రమోషన్ సాంగ్ వ్రాయడం జరిగిందన్నారు. నిర్మాత ఏవీ వర్మరాజు మాట్లాడుతూ కమర్షియల్‌గా హిట్ కాకపోయిన సమాజానికి మంచి చిత్రాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ చిత్రం నిర్మించడం జరగుతుందన్నారు. బాలల హక్కులు సంరక్షణకు ఈ చిత్రం మంచి సందేశం అందిస్తుందన్నారు. అంతర్జాతీయ అవార్డు ఖచ్చితంగా వస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు.

భీమిలి ప్రాంతాల్లో విద్యార్థులతో చిత్రీకరించనున్నామని వెల్లడించారు. వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తారక్ విశాఖ నుంచి అంచెఅంచెలుగా ఎదిగి రెండు పెద్ద సినిమాలకు హిట్ ప్రమోషన్ సాంగ్స్ అందించడం గర్వకారణమన్నారు. ఇటువంటి మంచి చిత్రాన్ని ప్రజలు ఆదరిస్తారని, తప్పకుండా విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ చిత్రానికి సాహిత్యం దుర్గాప్రసాద్ కెమెరా మాన్ కిరణ్, వ్యవహిరిస్తున్నారన్నారు. ఫిబ్రవరి మొదటి వారం నుండి లాంచనంగా మానవనరులు గంటా శ్రీనువాసురావు చేతులు మీదుగా ప్రారంభమవుతుందని తెలిపారు.





Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 8099492993